




RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 254 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 4-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00


## బంగ్లాలో ఆగని దాడులు

- వరుస దాడుల్లో హిందువుల హతం
- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

ఢాకా -
బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన..

-మిగతా 2 లో



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ రక్తపాతం

- రెండు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి
- సుక్మాలో 12 మంది, బీజాపూర్‌లో ఇద్దరు

రాయ్ పూర్ -
ఛత్తీస్‌గఢ్ అడవులు మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లాయి. సుక్మా, బీజాపూర్ జిల్లాల్లోని పచ్చని అడవులు రక్తమోడాయి. రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశాల నుంచి భారీగా ఆయుధాలు లభించాయి. ఈ ఏడాదిలో జరిగిన మొదటి భారీ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఇదేనని అధికారులు చెప్పారు.పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

-మిగతా 2 లో





### వెనిజులాపై అమెరికా
## బరితెగింపు

- డ్రగ్స్ పేరుతో చమురు కోసం దాడి
- కారకస్ సహా పలు ప్రాంతాల్లో బాంబుల మోత
- దేశంలో అత్యవసర పరిస్థితి
- అమెరికా కస్టడీలో మదురో దంపతులు
- తమ నేత ఆచూకీ చెప్పాలన్న వెనిజులా
- అమెరికాది క్రిమినల్ చర్య అంటూ ఖండన
- ట్రంప్ దూకుడును ఖండించిన దేశాలు

కారకస్
మొత్తానికి అందరూ ఊహిస్తున్నదే జరిగింది. చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి. అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయి. వారిద్దరూ తమ అధీనంలోనే వున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన ట్రంప్, అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బలగాల సహకారంతో పని పూర్తి చేశామన్నారు. మదురోపై క్రిమినల్ అభియోగాల విచారణ వుంటుందని చెప్పారు. వెనిజులాలోని పలు రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగినట్లు వార్తలందాయి. శనివారం తెల్లవారు జాము నుంచి చాలా వేగంగా ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి.వెనిజులా గగనతలాన్ని ఉపయోగించవద్దంటూ దాడులకు ముందుగానే అమెరికా విమానయాన సంస్థలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, నివాస సముదాయాలే లక్ష్యంగా దాడులు జరిగాయని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ తెలిపారు. ప్రభుత్వ టీవీతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆమె, తమ అధ్యక్షుడు

-మిగతా2 లో

# కేసీఆరే దోషి

### ప్రాజెక్టులకు మరణశాసనం రాసింది ఆయనే

- వాటిని ఏపీకి తనఖాపెట్టిన ఘనుడాయన
- ప్రాణమున్నంత వరకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తా
- మా చిత్తశుద్ధిని శంకిస్తే తోలుతీస్తామన్న వారి నాలుకలు కోస్తా
- బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపిస్తాం
- 'నీళ్లు-నిజాలు'పై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు ప్రతిపాదన
- ఉభయసభలు సోమవారానికి వాయిదా

హైదరాబాద్
తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమే..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాంద' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. 'దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయనుడ' అని సీఎం భావోద్వేగంతో చెప్పారు.

-మిగతా 2 లో





## సీఎంది నేర ప్రవృత్తి

- అసెంబ్లీలో అబద్ధాల వరద పారించారు
- బెదిరిస్తూ, బూతులు మాట్లాడారు
- కేసీఆర్‌ను ప్రశ్నించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే :
- బీఆర్ఎస్ ఎల్పీ ఉపనాయకులు టీ హరీశ్‌రావు

హైదరాబాద్
అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టీ హరీశ్‌రావు అన్నారు. బెదిరిస్తూ, బూతులు మాట్లాడుతూ ఆయన తన నేర ప్రవృత్తిని బట్టబయలు చేసుకున్నారని విమర్శించారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావును ప్రశ్నించడం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని సీఎం గ్రహించాలని హితవు పలికారు. 'నీళ్లు-నిజాలు' అంశంపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన ప్రసంగం మొత్తం అబద్ధాలేనని కొట్టిపారేశారు.

-మిగతా 2 లో




## టెస్లాను దాటిన బీవైడీ

- గ్లోబల్ విక్రయాల్లో టాప్‌లోకి.
- ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బీవైడీ రికార్డ్.

న్యూఢిల్లీ
అమెరికాకు చెందిన అపరకుబేరుడు ఎలన్‌మ స్కుకు చెందిన టెస్లాను చైనా ఆటోమొబైల్ దిగ్గజం బీవైడీ అధిగమించింది. గడిచిన ఏడాది 2025 విక్రయాల్లో మొదటిసా రిగా టెస్లాను బీవైడీ వెనక్కి నెట్టింది. గ్లోబల్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం..ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బీవైడీ రికార్డ్ సృష్టించింది. మరోవైపు టెస్లా అమ్మకాలు తొలిసారి తగ్గిపోయాయి. 2025లో గ్లోబల్‌గా టెస్లా 16.3 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది. ఇది గత ఏడాదిలోని 17.3 లక్షల యూనిట్లతో పోలిస్తే 8.6 శాతం తగ్గుదల. వార్షిక ఉత్పత్తిలోనూ 6.7 శాతం పతనాన్ని చవి చూసింది. మరోవైపు 2025లో బీవైడీ 46 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది.ఇది 2024 కంటే 7.7 శాతం అదనం. ఇందులో కేవలం పూర్తి ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 28 శాతం పెరిగి 22.5 లక్షల

-మిగతా 2 లో

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సీఎం భట్టి వెల్లడి

హైదరాబాద్ -
పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం,

-మిగతా 2 లో





## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

సూర్యాపేట,
తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. (శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

-మిగతా 2 లో

## సర్కార్ విద్యార్థులు న్యూస్ పేపర్లు చదవాల్సిందే

- యూపీ బాటలో రాజస్థాన్.. అమలుకు ఉత్తర్వులు జారీ
- పిల్లల్లో పఠనాసక్తి, జనరల్ నాలెడ్జ్ పెంచడానికి విద్యా శాఖ కృషి



2 లో

# పోరాట పటిమ, తెగింపు నేర్పింది తెలంగాణే

### కొండగట్టు అంజన్నతోనే నాకు పునర్జన్మ

- వ్యక్తులపై కాదు.. పాలసీలపైనే మా పోరాటం
- రెండు రాష్ట్రాల సమన్వయంతో ఆలయ అభివృద్ధి
- జగిత్యాల జిల్లా కొండగట్టులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో ఆలయ అభివృద్ధి పనులు
- 96 గదుల వసతి సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన



కరీంనగర్
నాలో ఉన్న తెగువ, తెగింపు, పోరాట పటిమ నేర్పింది తెలంగాణే.. నా పోరాటం వ్యక్తులపై కాదు.. పాలసీలపైనే ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గతంలో విద్యుత్ ప్రమాదం నుంచి అంజన్నే తనను కాపాడారని, కొండగట్టు తనకు పునర్జన్మ ఇచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

-మిగతా 2

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ రక్తపాతం

మొదటి తరువాయి

బీజాపూర్‌లోని బసగూడ తర్రెం అటవీ ప్రాంతం, సుక్మాలోని కొంతా కిష్టారమ్ అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు దాగి ఉన్నారన్న సమాచారం నిఘా వర్గాల ద్వారా అందింది. అనంతరం జిల్లా రిజర్వ్ గార్డు (డిఆర్‌జి) బృందాలు శనివారం ఉదయం వేర్వేరుగా తమ పరిధిలోని ప్రాంతాల్లో సోదాలు జరిపాయి. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 14 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. సుక్మా ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి 12 మంది మావోయిస్టు మృతదేహాలను, బీజాపూర్ నుంచి ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు బస్తర్ ఐజి సుందర్రారాు పట్టిలింగం చెప్పారు. ఘటన ప్రదేశాల నుంచి ఒక ఏకే-47, ఇన్సాస్ రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన రెండు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నట్టు ఆయన తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆపరేషన్ వివరాలను మాత్రం వెల్లడించలేదు. పూర్తి వివరాలను ఆపరేషన్ ముగిశాక చెప్తామని వివరించారు. ఇక ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా సిబ్బందికి ఏమైనా గాయాలయ్యాయా అన్నదానిపై ఎలాంటి సమాచారమూ లేదు. దీని గురించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.256 మంది మావోయిస్టులు మృతి.. 1650 మంది లొంగుబాటుఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో సుక్మా, బీజాపూర్ జిల్లాలు అత్యంత మావోయిస్టు ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో ఒకప్పుడు వీటిని మావోయిస్టులకు కంచుకోటగా పిలిచేవారు. ఇప్పుడు అవే జిల్లాల్లో ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం, మావోయిస్టులు తమ ప్రాణాలను కోల్పోతుండటం గత కొన్ని నెలలుగా జరుగుతున్నది. ముఖ్యంగా 2025లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు పెద్దదెబ్బే తగిలిందని అధికారులు అంటున్నారు. ఇక్కడ దాదాపు 256 మంది మావోయిస్టులు మృతిచెందగా, దాదాపు 1650 మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోయారని వారు గుర్తు చేస్తున్నారు. దేశంలో మావోయిస్టులను లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ సర్కారు నిర్ణయించుకున్నది. ఇందుకోసం ఈ ఏడాది మార్చి 31ని డెడ్‌లైన్‌గా నిర్దేశించుకున్నది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో పదేపదే ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌తో అడవులను జల్లెడపడుతూ మావోయిస్టులపై హత్యాకాండకు పాల్పడుతోంది.

# బంగ్లాలో ఆగని దాడులు

మొదటి తరువాయి

తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# సీఎంది నేర ప్రవృత్తి

మొదటి తరువాయి

ఆయన వికృతభాషకు సభ్యసమాజం తలదించుకుంటున్నదనీ, స్పీకర్ ఆయన్ని వారించకపోవడం విచారకరమని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం 2009 సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కార్యాలయం నోట్ ఇస్తే, 2014 ఎన్నికల సమయంలో డీపీఆర్ కోసం జీవో జారీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీది అని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఏనాడు భాగం పంచుకోలేదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అన్ని విషయాల్ని ఆధారాలతో వివరిస్తానని తెలిపారు.

# వెనిజులాపై అమెరికా బరితెగింపు

మొదటి తరువాయి

ఆయన భార్య జీవించి వున్నారా లేదా చెప్పాలని, ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అమెరికా ఆర్మీలో అత్యున్నత మిషన్ యూనిట్ అయిన ఎలైట్ డెల్టా ఫోర్స్ సభ్యులు మదురో దంపతులను కస్టడీలోకి తీసుకున్నట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా అమెరికా మిలటరీ చర్యను పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్త మవుతున్నాయి. తొలుత శనివారం తెల్లవారు జామున రాజధాని నగరంలో ఏడు చోట్ల పేలుళ్ళు సంభవించాయి.నగరంలో పలు చోట్ల దట్టమైన పొగ కమ్ముకున్న, ప్రజలు వీధుల్లో పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కారకస్ గగనతలంలో పలు అమెరికా చినూక్ మిలటరీ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న వీడియోతో సహా ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు బయటకు వచ్చాయి. బాంబు దాడుల కారణంగా కారకస్‌లోని మిలటరీ బేస్‌తో సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న విమానాల శబ్దాలు కూడా వినిపించాయని అధికారులు తెలిపారు. నెలల తరబడి తమపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నాలు సాగించిన ట్రంప్ చివరకు పౌర, సైనిక స్థావరాలపై దాడులకు తెగించారని మదురో ప్రభుత్వం విమర్శించింది.దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించింది. పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్టు తెలిపింది. పదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసినట్టు తెలిపింది. 'మన గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించాయి. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు మన ప్రజల ఆవాసాలపై విరుచుకుపడుతున్నాయి." అని వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ సోషల్ మీడియాలో వీడియో ప్రకటన చేశారు. దక్షిణ కారకస్‌లోని అతి పెద్ద మిలటరీ సముదాయంపై, మిరాండా, అరగ్వా, లా గుయిరా, రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగాయని లోపెజ్ తెలిపారు. ఈ దాడులతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలను అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

# కేసీఆరే దోషి

మొదటి తరువాయి



ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 'నీళ్లు-నిజాలు' అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలోడకాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూడ అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎండ ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్‌ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.శాసనసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

# పోరాట పటిమ, తెగింపు నేర్పింది తెలంగాణే

మొదటి తరువాయి

ద



'రాజకీయాల్లో తనకు కావాల్సిన పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నేల నుంచే వచ్చాయి' అని అన్నారు. ఓటమికి భయపడకుండా ప్రజల కోసం నిలబడే తత్వం ఇక్కడి ప్రజల స్ఫూర్తి నుంచే తనకు వచ్చిందన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజకీయాల్లో తనకు వ్యక్తిగతంగా ఎవరూ శత్రువులు లేరని పవన్ స్పష్టం చేశారు. జనసేన పోరాటం ఎప్పుడూ విధానాల (పాలసీల) పరంగానే ఉంటుందని, అందులో ప్రజా ప్రయోజనాలే పరమావధి అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో 'జనసైనికులు' ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. వంద మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుందని, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా సాగుతోందని అన్నారు.అభివృద్ధిలో రెండు రాష్ట్రాల సహకారంకొండగట్టు ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు గిరిప్రదక్షిణ మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తాను స్వయంగా పాల్గొంటానని ప్రకటించారు. కొండగట్టు ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం టీటీడీ కేటాయించిన రూ.35.19 కోట్లతో పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ భూమిపూజ చేశారు. ఇందులో భాగంగా 96 గదులతో కూడిన భారీ వసతి సముదాయం (ధర్మశాల), సందర్శకుల కోసం ప్రత్యేకంగా దీక్ష విరమణ మండప నిర్మాణానికి శంకస్థాపన చేశారు. ఈ పర్యటనలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ చైర్మెన్ బిఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.నేను సెంట్రలిస్టుని.. : పవన్‌కళ్యాణ్'నాకు ఏ సిద్ధాంతమూ లేదంటారు. నాకు ఫలానా సిద్ధాంతం ఏదైనా ఉందని చెప్పాలంటే నేను లెఫ్టిస్టునో, రైటిస్టునో కావచ్చు. కానీ నేను సెంట్రలిస్టును. ఎందుకంటే డబ్బు ఉన్న వాడే ఉండకూడదు అని చెప్పే కమ్యూనిస్టు సిద్ధాంతమే సరైందయితే.. కమ్యూనిస్టు దేశం చైనానే క్యాపిటలిస్టుగా మారింది. అందుకే నేను సెంట్రలిస్టు సిద్ధాంతాన్ని ఒక ప్రయోగంగా తీసుకుని ముందుకు వెళ్తున్నా. అది పనిచేయడం వల్లే నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను.' అని పవన్ తన కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో వ్యాఖ్యానించారు. దేశంలో మెజార్టీ ప్రజలంతా పాటించే హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన తాను ముస్లిములకు వ్యతిరేకం కాదని, నేను ఏ వర్గానికో, ఏ మతానికో కొమ్ముకాయనని తెలిపారు. హిందూ దేవుళ్లపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తప్పు అన్నందుకు తన మీద మత ముద్ర వేస్తున్నారన్నారు.సుమారు అరగంటకుపైగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ తెలంగాణ సాయుధ పోరాటం గురించి, ఆదిలాబాద్ అటవి తల్లిబాట, నల్లమల యురేనియం తవ్వకాల వ్యతిరేక పోరాటం ఇలా పలు అంశాలపై మాట్లాడారు. తనకు బలహీనమైన వ్యక్తులు వేల మంది అవసరం లేదని, పార్టీ కోసం బలంగా నిలబడే వంద మంది ఉన్నా చాలంటూ కార్యకర్తలకు హితబోధ చేశారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

మొదటి తరువాయి

అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ౼÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్టిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

# సర్కార్ విద్యార్థులు న్యూస్ పేపర్లు చదవాల్సిందే

**యూపీ బాటలో రాజస్థాన్.. అమలుకు ఉత్తర్వులు జారీ**

**పిల్లల్లో పఠనాసక్తి, జనరల్ నాలెడ్జ్ పెంచడానికి విద్యా శాఖ కృషి**

జైపూర్,



ఉత్తర్ ప్రదేశ్ తరహాలోనే రాజస్థాన్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేస్తూ రాజస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పదజాలాన్ని మెరుగు పరచడం, ప్రపంచ జ్ఞానాన్ని పెంచే లక్ష్యంతో రాజస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉదయపు ప్రార్థనా సమావేశంలో(మార్నింగ్ అసెంబ్లీ) కనీసం పది నిమిషాలపాటు వార్తాపత్రికలను విద్యార్థులు చదవాలని డిసెంబర్ 31న జారీ చేసిన ఉత్తర్వులో రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశించింది.ప్రతి ప్రభుత్వ సీనియర్ సెకండరీ, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు తప్పనిసరిగా రెండు వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, అందులో ఒకటి హిందీ, మరొకటి ఇంగ్లిష్ పత్రిక ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పర్ ప్రైమరీ స్కూళ్లు తప్పనిసరిగా కనీసం రెండు హిందీ వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, వీటికి అయ్యే ఖర్చును రాజస్థాన్ విద్యా మండలి భరిస్తుందని తెలిపింది.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

మొదటి తరువాయి

ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# టెస్లాను దాటిన బీవైడీ

మొదటి తరువాయి

యూనిట్లకు చేరుకున్నాయి. 'చైనా నూతన ఇంధన వాహనాల తయారీదారులు ఉత్పత్తి, సరఫరా గొలుసులలో మరింత పోటీతత్వాన్ని సాధిస్తున్నారు. ఈ కంపెనీలు పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)పై నిరంతరం పెట్టుబడులు పెట్టడం, సాంకేతికతను వేగంగా అభివృద్ధి చేయడం, చైనాలోని అధునాతన తయారీ ఫ్యాక్టరీలు తదితర అంశాలు ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయి." అని చైనా ప్యాసింజర్ కార్ అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ కుయ్ డాంగ్షు పేర్కొన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు





**పెద్దపల్లి / హుస్నాబాద్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సాంఘిక దురాచారాలను ఎదిరించిన తొలి మహిళ, భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా పెద్దపల్లి, హుస్నాబాద్ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు జరిగాయి. ాపెద్దపల్లి విద్యుత్ బీసీ సంఘం కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి ఆమె త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా సంఘం సెక్రటరీ కాసుల కిరణ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి నేటి తరం ఉపాధ్యాయులకు, మహిళలకు ఆదర్శమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని



పిలుపునిచ్చారు. హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మహిళా సమానత్వానికి బాటలు వేసిందని, ఆమె జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం సంతోషకరమని పేర్కొన్నారు. అదే రోజు హుస్నాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తమ ఇళ్లలో తయారు చేసిన సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రదర్శించి ఆనందాన్ని పంచుకున్నారు. ప్రధానాచార్యురాలు పాలరాం శ్రీలతను పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దఎత్తున ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**పెద్దపల్లి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం2026 సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సంకేతాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని ప్రోత్సహించారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, కేవలం ట్రాఫిక్ సిబ్బందే కాకుండా ప్రతి వ్యక్తి స్వీయ సంరక్షణ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే కష్టాలను హృదయాన్ని తాకేలా వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిధులు లేక ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలని డిమాండ్



**రామగుండం, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టినా, వరదల కారణంగా అవి మునిగిపోతున్నాయని ఆయన తెలిపారు. ఈసారి ప్రత్యేక నిధులు కేటాయిస్తే మరమ్మతులు చేసి నిరుపేదలకు అందించవచ్చని సూచించారు. వైయస్సార్ ప్రభుత్వం కాలంలో 18 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులు అధికంగా ఉన్నందున వారి బతుకుదెరువు కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క పరిశీలించి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేషన్ ఎన్నికలపై బీజేపీ విమర్శలు



**కరీంనగర్ రూరల్ మండలం, జనవరి 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

త్వరలో జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంలు లోపాయికారి ఒప్పందాలతో ముందుకు సాగుతున్నాయని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. కొత్తపల్లి బీజేపీ నేతల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నగరపాలక సంస్థను ఎంఐఎం చేతిలో పెట్టడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఎంఐఎం ఇప్పటివరకు కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని, అలాంటి పార్టీ కార్పొరేషన్‌ను కైవసం చేసుకుంటామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. కరీంనగర్ ప్రజలు చైతన్యవంతులని, కాంగ్రెస్‌బీఆర్ఎస్ఎంఐఎంల రాజకీయ డ్రామాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కరీంనగర్ అభివృద్ధి బీజేపీ ద్వారానే సాధ్యమని, స్మార్ట్ సిటీతో పట్టణ రూపురేఖలు మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి వల్ల వందల కోట్ల నిధులు కరీంనగర్‌కు వచ్చాయని, రాబోయే ఎన్నికల్లో కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని ప్రవీణ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# గుడ్ లైఫ్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్ రూరల్ మండలం, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో హంస హాస్పిటల్స్, గుడ్ లైఫ్ హాస్పిటల్స్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. జనవరి 4న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కృష్ణా నగర్ జెండా గద్దె వద్ద జరిగే ఈ శిబిరంలో రూ.6000 విలువైన పరీక్షలు ఉచితంగా అందించనున్నారు. నిర్వాహకులు 34వ, 6వ డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్



**పెద్దపల్లి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి చౌరస్తాలో బీసీ జిల్లా అధ్యక్షుడు మనోజ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పూలే దంపతులు సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు, సమానత్వం సాధించేందుకు పోరాడారని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కందుల సదా శివులు, బీసీ జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ రాజేందర్ నేత, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, కవి రచయిత భాస్కర్ యాదవ్, ఇతర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభ



**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఆదివారం కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరగనుందని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి హాజరుకానున్నారు. జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ కూడా పాల్గొననున్నారు. సిపిఐ గత వందేళ్లుగా కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ పోరాటాలు నిర్వహించిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని కమాన్ సర్కిల్, బస్టాండ్, గీతభవన్ చౌరస్తా, కలెక్టరేట్ రోడ్డు సిపిఐ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో ఎరుపుమయం అయ్యాయని తెలిపారు. రెడ్ షర్ట్ వాలంటీర్లు, డప్పు చప్పుళ్లు, కోలాట బృందాలు, కళాకారుల విప్లవ గేయాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగనుందని చెప్పారు. వామపక్ష, అభ్యుదయ వాదులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రిజర్వేషన్లు అనుకూలిస్తే మున్సిపల్ ఎన్నికల పోటీకి సిద్ధం

## పాశం తిరుపతి



**కరీంనగర్ రూరల్ మండలం, డిసెంబర్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొమ్మకల్ గ్రామానికి చెందిన రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన 6వ డివిజన్‌లో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ, భారతీయ జనతా పార్టీకి విధేయుడిగా కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తో మూడు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. డివిజన్ సమస్యలపై తనకు అవగాహన ఉన్నందున రిజర్వేషన్లు అనుకూలిస్తే ఈసారి మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీ చేయాలని సంకల్పించానని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో, మంత్రి ఆశీస్సులతో 6వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, డివిజన్‌ను ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు శ్రమిస్తానని పేర్కొన్నారు.

# అల్ట్రాటెక్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం నియామకం



**పాలకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బసంతనగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో శనివారం కాంట్రాక్ట్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం జరిగింది. సంఘం అధ్యక్షుడు కౌశిక హరి ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ పేర్లను ప్రకటించారు. పాలకుర్తి గ్రామానికి చెందిన పెరుమాండ్ల రమేష్, పుట్నూరు గ్రామానికి చెందిన బత్తిని సతీష్, ఈశాల తక్కల్లపల్లి గ్రామానికి చెందిన కండే స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు కార్మికులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ముగ్గురి నియామకంపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు








**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలో వివిధ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మహిళల విద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే సమాజ పరివర్తనం సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో



జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలు మహిళలకు, అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకమని, ఆమె తెగువ, సేవాభావాన్ని నేటితరం యువత అనుసరించాలని సూచించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థినీలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ వరలక్ష్మి విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అవలంబించాలని విద్యార్థినీలకు సూచించారు. జిల్లా కార్యాలయంలో యూఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అల్లపు అభిలాష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే విద్యనే ఆయుధంగా చేసుకొని మహిళలపై, దళితులపై జరిగిన అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవాత్మక నాయకురాలని అన్నారు. ఆమె ఆశయాలు నేటి కాలంలో కూడా ప్రాసంగికమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక సంస్థల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించారు.

## సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్



**పాలకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో జరగనున్న శ్రీ సమ్మక్కసారలమ్మ జాతరకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్ ఆల్ట్రాటెక్ కంపెనీ అధికారులకు వినతి పత్రం అందించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. ఈనెల 26 నుండి 30 వరకు జరగనున్న జాతర సందర్భంగా దేవాలయం వద్ద సివిల్ వర్క్, లైట్లు, రంగులు, టాయిలెట్స్, త్రాగునీరు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరగా, కంపెనీ అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడ్నాల జ్యోతి రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**గంగాధర, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో పౌర్ణమి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కీర్తిశేషులు పడకంటి వెంకటేశం, సత్తెమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పడకంటి శ్రీనివాస్‌పద్మ, మనుమడు పడకంటి సంతోష్ కుమార్‌మౌనికతో పాటు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానం విజయవంతం చేశారు.

## సర్పంచ్‌గా గెలిచిన తణుకు సంధ్యకు ఘనంగా సన్మానం




**వీణవంక మండలం, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గంగవరం గ్రామ సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన తణుకు సంధ్యను కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్నకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశం, యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ, ఉపాధ్యక్షుడు ఎన్. సంతోష్, నాగమల్ల దయాకర్, మండల అధ్యక్షుడు రామిడి శ్రీధర్ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కొత్త సర్పంచ్ కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితా సవరించాలని చేయాలని బీఆర్ఎస్ డిమాండ్



**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఇటీవల ప్రచురించిన ఓటర్ల జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాలని బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకే ఇంటిలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల ఓటర్ వివరాలు వేర్వేరు చోట్ల నమోదు కావడం, ఇతర వార్డుల ఓటర్లు తప్పుగా కొత్త వార్డుల జాబితాలో చేరడం, ఇంటి నంబర్లు లేకుండా పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఇవి ఎన్నికల్లో అభ్యర్థులు, ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయని హెచ్చరించారు. జీవో ఎంఎస్ నంబర్ 144 ప్రకారం నిర్ణయించిన వార్డు సరిహద్దులు, ఇంటి నంబర్లకు అనుగుణంగా జాబితాను సవరించి ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ నూతన క్యాబినెట్ ప్రమాణ స్వీకారం



**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 304 కరీంనగర్ నూతన జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం జనవరి 4 ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఏఎంఆర్ ఉన్నతి, అలుగునూరులో జరగనుంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వాకర్ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు పిలుపునిచ్చారు. నడవండినడిపించండి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో 1986లో విశాఖపట్నంలో స్థాపించబడిన వాకర్స్ ఇంటర్నేషనల్ పరిధిలో ఇటీవల కరీంనగర్ జిల్లా 12వ జిల్లాగా ఏర్పడింది. గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 మంది క్యాబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగనుంది. ఈ సమావేశానికి వాకర్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రవి రాజు హాజరుకానున్నారు. 9 జిల్లాల పరిధిలోని 40 వాకర్ సంఘాల కార్యవర్గం కూడా ప్రమాణ స్వీకారం చేయనుంది. కర్నూలు జిల్లా కేంద్రంగా ఉన్న 40 సంఘాల సభ్యులు కలిపి 8,000 మంది ఈ పరిధిలో ఉన్నారు. వాకర్ సంఘాలు సమాజ సేవలో భాగంగా గ్రామాల్లో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ, వాకింగ్ ట్రాక్స్, యోగా, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాల కోసం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయి. ఈ సమావేశంలో ఫౌండర్స్, గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు, గవర్నర్ ఎలెక్ట్ గుడిపాటి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ గొట్టుముక్కల రవీందర్, పి.ఆర్.ఓ & ప్రోగ్రామ్ చైర్మన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, కోశాధికారి మిల్కూరి సమ్మిరెడ్డి, జాలివాకర్ లోకేందర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డ్రైనేజీ పనుల నాణ్యతపై ఫిర్యాదుతో కదిలిన అధికారులు



**పాలకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పుట్నూరు గ్రామంలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనుల నాణ్యతపై గ్రామానికి చెందిన వైద్య నరేష్ సోషల్ మీడియాలో ఫిర్యాదు చేయడంతో అధికారులు కదిలారు. ప్రధాన రహదారికి ఒకవైపు జరుగుతున్న పనుల్లో కాంట్రాక్టర్ నిబంధనలు పాటించకపోవడంతో నరేష్ ఎంపీడీఓకు సమాచారం అందించాడు. శనివారం అధికారులు పరిశీలించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా ధనం వృథా కాకుండా కాపాడిన నరేష్‌ను గ్రామస్థులు అభినందించారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**




**పెద్దపల్లి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహిళలు చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వంగార భవాని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు తమ చుట్టుపక్కల జరిగే హింస, చట్ట విరోధ చర్యలను అరికట్టడానికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని మహిళలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, బీసీ సంఘం చైర్మన్ రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సత్యనారాయణ, వెంకటరమణ, కే. రవి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు నిర్మిస్తామన్న ప్రభుత్వం పై బీజేపీ మండల అధ్యక్షుడి ఆగ్రహం



**గన్నేరువరం, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల సమయంలో డబుల్ రోడ్ పేరుతో ప్రజల ఓట్లు పొందినా, రెండేళ్లు గడిచినా పనులు పూర్తి చేయలేదని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ,గుండ్లపల్లిగన్నేరువరంఇల్లంతకుంట పొత్తూరు వరకు వంద రోజుల్లో రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ప్రజలను మోసగించిందని ఆయన ఆరోపించారు. కంకర తేలిన రహదారితో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, గునుకుల కొండాపూర్ వద్ద ప్రమాదకర పరిస్థితులు ఉన్నా శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు ధర్నా చేస్తామన్న హెచ్చరికతో ఉలిక్కిపడిన ఎమ్మెల్యే కవ్వంపల్లి 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వీడియో సందేశం విడుదల చేసినా, ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని నికేష్ ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేస్తామన్న ప్రకటన హాస్యాస్పదమని, ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరితో రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నికేష్ హెచ్చరించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**కరీంనగర్/సిద్దిపేటలో, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని ఆర్ట్స్, సైన్స్, కామర్స్, ఫార్మసీ కళాశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని




ప్రసంగాల్లో పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించారు. మహిళల హక్కుల కోసం పోరాడిన వీరవనిత సావిత్రిబాయి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. సిద్దిపేటలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కొమురవెల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు.

# వ్యక్తిత్వ వికాసమే విజయానికి పునాది

**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రతి విద్యార్థి తనలోని బలహీనతలను తగ్గించుకుంటూ, బలాలను పెంచుకోవడమే నిజమైన వ్యక్తిత్వ వికాసమని రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నగ్నునూర్ సమీపంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళల గౌరవాన్ని పెంచే ఆయుధం ఉన్నత విద్యేనని, సావిత్రిబాయి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. విద్యతో పాటు ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, నైపుణ్య సంపద ఉంటేనే భవిష్యత్తు ఉజ్వలమవుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత, లక్ష్యంపై దృష్టి ఉన్న యువతకు అనంత అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి అందజేశారు.



కార్యక్రమంలో లయన్ ఇనుగుర్తి రమేష్ విద్యార్థులు విజ్ఞాన సమపార్జనతో పాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రిన్సిపల్ మాలతీ యువతలో గురువులపై గౌరవం, నైతిక విలువలు తగ్గిపోవడం విచారకరమని అన్నారు. చివరగా ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి పాడిన భక్తిగీతం విద్యార్థినుల కరతాళధ్వనులతో ఆకట్టుకుంది. అదే రోజు వివేకానంద హై స్కూల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన సక్రమమైన దినచర్యతో ఎంచుకున్న లక్ష్యాలను సులభంగా చేరవచ్చని విద్యార్థులకు సూచించారు. అలవాట్లు, ప్రవర్తన, మాట తీరు, సామాజిక సంబంధాలు వ్యక్తిత్వానికి పునాదులని, చెడు అలవాట్లను దూరం చేసుకుంటూ ఆకర్షణీయమైన వ్యక్తులుగా మారాలని అన్నారు. కార్యక్రమంలో గంద్ర లక్ష్మణ్ రావు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం బుర్ర మధుసూదన్ రెడ్డిని ఘనంగా సత్కరించింది.

# వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నారాయణ యాగం ఘనంగా తిరుప్పావడ సేవ

**వినోభా నగర్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ధనుర్మాసం సందర్భంగా వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రతిరోజూ నారాయణ యాగం, తిరుప్పావై సేవలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో 18వ రోజు నారాయణ యాగం, తిరుప్పావడ సేవ (అన్నకూటోత్సవం) విశేషంగా నిర్వహించబడింది. పులిహోర, పండ్లు, స్వీట్లతో స్వామి వారి రూపాన్ని చేసి అలంకరించి వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిపారు. ధనుర్మాసం ప్రత్యేకతను, తిరుప్పావడ సేవ విశిష్టతను పండితులు భక్తులకు వివరిస్తూ ఆధ్యాత్మికతను చాటారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ చైర్మన్ గుబ్బా మహేష్, ప్రాజెక్ట్ చైర్మన్ గుంత సాంబమూర్తి, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్, కమిటీ అధ్యక్షుడు ఇల్లెందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యంసాని శ్రీనివాస్, కోశాధికారి అత్తెల్లి ప్రవీణ్ మాట్లాడుతూ





ధనుర్మాసంలో ప్రతిరోజూ నారాయణ యాగం, తిరుప్పావై సేవలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయని తెలిపారు. జనవరి 7న సంగీతగాన నివేదన, జనవరి 8న 108 దీపాలతో మంగళహారతులు, జనవరి 11న 108 గంగాలతో పాయసం నివేదన, జనవరి 12న మహా పూర్ణాహుతి, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కల్యాణం, వివాహం కాని వారి కోసం వారణమాయిారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొని వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

**ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**ఎల్బీ నగర్ ,జనవరి 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్, సహారా ఎస్టేట్స్‌లో మహాత్మా జ్యోతిబా పూలే సతీమణి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ౹ాజజ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. ఆమె ఆశయాలను నేటి



తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ట రవి ,ప్రవీణ్ , పూలే యువజన సంఘం అధ్యక్షుడు శ్రీధర్ , ప్రవేట్ ఉద్యోగుల సంఘం నాయకుడు రాములు స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- సుదర్శన్ రెడ్డి**




**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా 2025పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం 41 శాతం మ్యాపింగ్ మాత్రమే పూర్తయిందని, రాబోయే 15 రోజుల్లో కనీసం 70 శాతం పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు రోజుకు కనీసం 30 ఎంట్రీలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్ 2002ను ఎస్.ఎస్.ఆర్ 2025తో లింకేజీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ముద్రించి పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేయాలని, ప్రతి ఇంటికి రెండు ఫారాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, తహసీల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ సమావేశాలు నిర్వహించి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చెయ్యాలీ

**- కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జైపూర్ మండలం వేలాలలో గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా రహదారి, ప్రాంగణంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఎం.పి. లాడ్స్ నిధులతో ఆలయ పరిధిలో అభివృద్ధి పనులు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో భోజనం చేశారు. ఇక జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు త్రాగునీరు, విద్యుత్, వేర్వేరు మూత్రశాలలు, ప్రహరీ గోడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మహిళా విద్య, హక్కుల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కలెక్టర్ పేర్కొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలు



**హుస్నాబాద్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముందస్తుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తిరక్క రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. రెండు వివో గ్రూపుల ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో మార్క సాధన మొదటి బహుమతి, దాసరి అనూష రెండవ బహుమతి గెలుచుకున్నారు. మొదటి నలుగురికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి గ్రామ సర్పంచ్ మ్యాక ఎస్తేరా ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనందాసు సురేష్, వార్డ్ సభ్యులు, కార్యదర్శి సతీష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సూదుల సతీష్, మహిళా సంఘాల అధ్యక్షులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# హుసునాబాద్లో సంక్రాంతి సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలు





**హుస్నాబాద్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సంక్రాంతి పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని రేగొండ గ్రామం, 11వ వార్డు, మళ్ళిచెరువు తండాలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి.రేగొండ గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగిన పోటీల్లో 50 మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా మిక్సీ, రెండవ బహుమతిగా పెద్ద ఇడ్లీ కుక్కర్, మూడవ బహుమతిగా చిన్న ఇడ్లీ కుక్కర్ అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్స్‌లు ఇవ్వడం జరిగింది. ఎంపికైన ఐదుగురిని మండల స్థాయి పోటీలకు పంపనున్నట్లు నిర్వాహకులు



తెలిపారు.హుస్నాబాద్ 11వ వార్డులో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో తొమ్మిది మంది మహిళలు పాల్గొన్నారు. అందరికీ 500 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మళ్ళిచెరువు తండాలో కూడా ముగ్గుల పోటీలు నిర్వహించగా, సర్పంచ్ గుగులోతు మహేందర్ నాయక్, ఉపసర్పంచ్ భూక్యా విఠల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

# కొండగట్టు అభివృద్ధి విషయంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం



**జగిత్యాల, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు మరోసారి పాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈరోజు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వచ్చి తిరుమల తిరుపతి దేవస్థానాల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఆంజనేయస్వామి ఆలయానికి తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి మందిరాలు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం భక్తులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రభుత్వాలు మారినా, హామీలు మారినా పరిస్థితి మాత్రం మారలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆలయ అభివృద్ధి పేరుతో ప్రకటనలు, పూజలు, ఫోటోలు కనిపిస్తాయని, ఆ తర్వాత మౌనం అలవాటైందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలాంటి సమయంలో పక్క రాష్ట్రానికి చెందిన నాయకుడు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తోందని భావిస్తున్నారు.పవన్ కళ్యాణ్ ప్రారంభించే పనులు భక్తులకు ఉపశమనం కలిగించవచ్చని ఆశిస్తున్నప్పటికీ, ఇవి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. భక్తుల మౌలిక అవసరాలు తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రకటనలు కాదు పనులు కావాలని, హామీలు కాదు ఫలితాలు కావాలని కొండగట్టు సందేశం ఇస్తోంది.భక్తులు కోరుకుంటున్నది ఒక్కటేకొండగట్టును నిర్లక్ష్యం చేసే రాజకీయాలకు ఇక స్వస్తి పలకాలని.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**పెద్దపల్లి/హుస్నాబాద్/మంచిర్యాల/వరంగల్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా జిల్లాల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరిగాయి.పెద్దపల్లిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులను సత్కరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఉల్లంపల్లి గ్రామంలో సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు పాల్గొని సావిత్రిబాయి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మంచిర్యాలలో కన్నెపల్లి మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే,





సావిత్రిబాయి పూలే విగ్రహాలను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు. బాలిక విద్యతో సమాజం అభివృద్ధి చెందుతుందని వంశీకృష్ణ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకుడు



ఎర్రబెల్లి ప్రదీప్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా విద్య, సమానత్వం కోసం సావిత్రిబాయి చేసిన పోరాటం నేటి సమాజానికి మార్గదర్శకమని ఆయన అన్నారు.జిల్లాల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు, విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు





**సిద్దిపేట, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని రవాణా శాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీటీఓ కార్యాలయం నుండి నర్సాపూర్ క్రాస్ రోడ్ వరకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించగా, వేములవడ కామన్ రోడ్ వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి జరిమానాలు విధించారు. రోడ్ భద్రతపై అవగాహన పత్రాలను కూడా పంపిణీ చేశారు. స్కూల్ పిల్లలతో కలిసి సిద్దిపేట పాత బస్ స్టాండ్ నుండి విక్టరీ టాకీస్ చౌరస్తా వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో తలకు గాయాలు తప్పించుకోవచ్చని తెలిపారు. వాహనదారులతో రహదారి భద్రత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంవీఐ శంకర్ నారాయణ, ఏఎంవీఐ శ్రీకాంత్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ రవీందర్, హోమ్ గార్డ్స్ అష్రఫ్, వెంకటేష్, రామేశ్వర్ పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**పెద్దపల్లి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేయాలని, ప్రత్యేకంగా విశ్వ బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 50 ఏళ్లు పైబడిన విశ్వ బ్రాహ్మణులకు ప్రభుత్వం పెన్షన్ అందించాలని కోరారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వివాహాలలో ఆడబిడ్డలకు ఇచ్చే పుస్తే మట్టేలపై పూర్తి హక్కులు స్వర్ణకారులకే ఇవ్వాలని, జ్యూవెలరీ దుకాణాల్లో వాటి అమ్మకాలను నిషేధించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు.

# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సందే వేణు శ్రీనివాస్



**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఉత్తమ సేవా పథకంలో భాగంగా స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న సందే వేణు శ్రీనివాస్‌కు అవార్డు లభించింది. గతంలో చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.సేవా నిబద్ధతతో పనిచేసిన పోలీసు అధికారిగా గుర్తింపు పొందిన వేణు శ్రీనివాస్‌కు సహచరులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలిపిన నేతలు



**కడ్తాల్, జనవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మాజీ మంత్రి హరీష్ రావుని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, సర్పంచుల సంఘము రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొనుగోటి అర్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

- ఇందిరమ్మ చీరల పంపిణీ లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న
-మాజీ జడ్పీటీసీ నెరవెట్ల అశోక్ రెడ్డి
- కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలేపు కొండల్



**కల్వకుర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.గ్రామ సర్పంచ్ పరుశరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నెరవెట్ల అశోక్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలెపు కొండల్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకం గ్రామీణ మహిళలకు మరింత ఆత్మవిశ్వాసాన్ని, గౌరవాన్ని కలిగిస్తుందని కొనియాడారు. ఇందిరమ్మ చీరలు మహిళల ఆర్థిక భద్రతకు, సామాజిక ఉద్ధరణకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా గ్రామంలోని అర్హులైన మహిళలందరికీ చీరలు అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పరుశరాములు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గుత్తి కృష్ణ,సీసీ యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి ,ఈశ్వర్ బాలస్వామి, కొమ్ము పద్మ, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు




**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని కృష్ణానగర్ వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. బొమ్మకల్‌కు చెందిన ర్యాకం వెంకటేష్ ఎటువంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి ఇసుకను ట్రాక్టర్‌లో కరీంనగర్ వైపు తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి కోర్టుకు పంపించారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ఏఈఓల ఐక్యవేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల ఐక్యవేదిక 2026 క్యాలెండర్‌ను తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిలా నిలవాలని సూచించారు. రైతులను పంట మార్పిడి మరియు వాణిజ్య పంటల వైపు మరల్చడంలో నిరంతర కృషి చేయాలని ఏఈఓలకు ఆదేశించారు. ఏఈఓల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, సభ్యులు మోహన్, అశోక్, శ్రీనివాస్, కమిషన్ అధికారులు గోపాల్, సంధ్య, హరి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డు జంగారెడ్డి పల్లి గ్రామంలో శనివారం టీయుఎఫ్ఐడీసీ నిధుల నుండి రూ. 25 లక్షలతో 220 మీటర్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఖాదర్ ఖాద్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తోనే మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామచంద్రి, దుడ్డు సాయిలు, జంతుక శ్రీశైలం, జంగయ్య, దుడ్డు మల్లేష్, జంతుక యాదయ్య మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా సంవత్సర సదస్సు



**కరీంనగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
37వ జాతీయ రహదారి భద్రతా సంవత్సరం-2026 సందర్భంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు,సేఫర్ ఇండియన్ రోడ్స్ సభ్యులు కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాశం గంజ్‌లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఎం. స్వరూప రాణి ప్రారంభించారు. రోడ్ సేఫ్టీ క్విజ్ విజేతకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ బహుమతిగా అందజేశారు. పిల్లలకు రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరించి, రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ను కుటుంబ సభ్యులతో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. రాములు, బి. మల్లయ్య, పి. తిరుపతి, ఎన్. ఇందిరా సరస్వతి, జి. మధు సంగీత, జి. వినోదా పాల్గొన్నారు. సేఫర్ ఇండియన్ రోడ్స్ సభ్యులు విశ్వనాథ్, బలరామ్, ఘన్‌షామ్ ఓఝా, అన్మోల్ ఓఝా, ఎండీ. అబ్దుల్ అస్లాం తదితరులు హాజరయ్యారు.హైస్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రహదారి భద్రతపై అవగాహన పొందారు.

# సీఎం ను కలిసిన ఎమ్మెల్యే



**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని శనివారం ఆయన నివాసం లో ఎర్రవెల్లి భూ నిర్వాసుతులు కలవడం జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఎర్రవెల్లి గ్రామం ప్రాజెక్టు ముంపునకు గురి కాకుండా చూడాలని , ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అంద జేశారు.

# మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**ఇబ్రహింపట్నం జనవరి 03( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కప్పాడు సర్పంచ్ గీతా రాములయ్య , బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగ అధ్యక్షులు నీట్టు జగదీష్ ఆధ్వర్యంలో కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు కార్యకర్తలు పార్టీ శ్రేణులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికలలో కూడా విజయాలను సాధించాలని కలిసికట్టుతో పార్టీని ముందుకు నడపాలని మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉడతల జలంధర్ గౌడ్, ఉడతల శంకరయ్య గౌడ్, నీట్టు వీరయ్య తదితరులు ఉన్నారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్‌లో వందేభరత్ డెవలపర్స్ స్టాల్ ప్రారంభం






**నాంపల్లి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వందేభరత్ డెవలపర్స్ రియల్ ఎస్టేట్ స్టాల్‌ను సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిసరాలు, మంచాల ప్రాంతంలో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా సరసమైన ధరలకు ఓపెన్ ప్లాట్స్, ఫామ్ లాండ్స్, విల్లాస్ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చే ప్రజలు తమ సంస్థ ప్రతినిధులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అలాగే వందేభరత్ డెవలపర్స్ సైట్‌ను సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన కోరారు. ఈ స్టాల్ ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో సామాన్యులకు అందుబాటు అనే లక్ష్యాన్ని వందేభరత్ డెవలపర్స్ ముందుకు తీసుకెళ్తున్నట్లు స్పష్టమవుతోంది.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఇబ్రహింపట్నం, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఇబ్రహింపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని శనివారం ఉదయం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహింపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చి. భాస్కర్ చారి, డైరెక్టర్ తాళ్ల మహేష్ గౌడ్, మేడిపల్లి సర్పంచ్ సుగుణ సంపత్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రంగారెడ్డి, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె. రామారావు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఏడి జొన్నాల పద్మావతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు శనివారం నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అలమనేటి గోపాల్, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి ఛారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు









**చింతపల్లి, జనవరి 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల లో ఉన్న అతి పురాతనమైన దేవాలయం సుమారుగా 900 సంవత్సరాల చరిత్ర గల కాకతీయుల నాటి కాలంలో నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో గోడకొండ్ల నూతన ఎన్నికైన సర్పంచ్ కాశగోని .వెంకటయ్య – హేమలత దంపతులకు , వార్డు సభ్యుల దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద్భంగా దేవస్థాన చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్ దేవస్థాన పాలక మండలి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, వార్డు నెంబర్లు,ఇడుకుళ్ళ రాంమోహన్ గుప్త, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ కొండపైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే. లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి. పాండియన్ పంతులు ,ఆలయ ధర్మకర్తలు ,భక్తులు ,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## నల్గొండ మునిసిపల్ వార్డులలో ఉదయమే ఆకస్మిక తనికీలు చేసిన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ, జనవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ మున్సిపాలిటీలోని వార్డ్ నెంబర్ 28( శ్రీకృష్ణ నగర్) లో ఉదయపు తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ స్థానికులతో ముఖాముఖి నిర్వహించారు మున్సిపాలిటీ ద్వారా నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా పై ఆరా తీశారుపారిశుధ్యం,మురికి కాలువల పరిశుభ్రత పరిశీలించి డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.వీధులలో చెత్త పోస్తే జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.అమృత్-2 కింద మోతికుంట బండ్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని తెలిపారు.మున్సిపాలిటీలో చేపట్టే పారిశుధ్య పనులను వివరించిన మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ కలెక్టర్ వివరించారు.

## తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



**నల్లగొండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ ఉద్యోగుల సంఘం 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీ మరియు క్యాలెండర్‌ను గౌరవ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తన గృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం శ్రీబోధ లక్ష్మారెడ్డి సూచన మేరకు నిర్వహించబడింది.ఈ సందర్భంగా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి. సుబ్బయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వి. రమణ రావు, కోటిరెడ్డి, మాతంగి వీరబాబు, నరేష్, రాకేష్ తదితరులు న్యాయశాఖ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను చీఫ్ జస్టిస్ కి వివరించారు. ముఖ్యంగా మంజూరు కాకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులపై దృష్టి సారించారు.వారి వినతిని సానుకూలంగా స్వీకరించిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, గతంలో సమర్పించిన అర్జీలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి తెలియజేశానని, మరొక్కసారి ప్రభుత్వానికి న్యాయశాఖ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సూచిస్తానని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులను కూడా మంజూరు చేయాలని ఆదేశిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఆమనగల్లు అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

**-మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**ఆమనగల్లు, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ బస్తీబాట కార్యక్రమాన్ని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డు లో నాగిల్ల జగన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీనీ పాలించిన బిజెపి , కాంగ్రెస్ సంవత్సరాల నుంచి పరిపాలించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆమనగల్లు మున్సిపాలిటీ పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం ఎన్నికల కోసమే ఆమనగల్లు మున్సిపాలిటీ ప్రజలను వాడుకుంటూ ఆమనగల్లు పరిపాలన ను భ్రష్టు ప్రకటించారని ఉప్పల వెంకటేష్ గుర్తు చేశారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పాలకవర్గాన్ని ఎన్నుకుంటే డంపింగ్ యార్డు, ఇంటింటి మంచి నీటి సరఫరా, అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్లు తన చారిటబుల్ ట్రస్టు సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి ఉప్పల వెంకటేష్ పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంగలి రఘు, సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ మెంబర్ సాయిలు, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, జంతుక కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, వడ్డే మోని శివకుమార్, ఎనుముల రమేష్, ఆంజనేయులు యాదవ్, పంతు నాయక్,శ్రీకాంత్ నాయక్, ముజాహిద్, సత్తార్, రాములు, అఫ్రోజ్,శంకర్ నాయక్,శివ, లలితమ్మ, విమలమ్మ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మహేష్ నేత, గణేష్ నాయక్,లండం యాదగిరి, దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటంతోనే జీతాలు:మోష



**వనపర్తి జనవరి 3 నీలగిరి ఎక్స్ ప్రెస్**
పోరాటంతోనే స్వీపర్లకు 9 నెలల పెండింగ్ జీతాలు జనవరి 1న ప్రభుత్వం ఇచ్చిందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోష అన్నారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమావేశం ఖయ్యూం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మోష మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వీపర్లు మాత్రమే నెలకు కేవలం రూ. 5200 అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారన్నారు. ఇంత తక్కువ వేతనం ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగికి లేదన్నారు. ఇచ్చే ఆ తక్కువ వేతనం కూడా ప్రతి నెల ఇవ్వకుండా సుప్రీంకోర్టు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని స్పష్టమైన తీర్పు ఉన్న, ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వెంటనే స్వీపర్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 5,200 వేతనం ఇస్తున్నారని ఇంత తక్కువ వేతనం రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేదన్నారు. ఇచ్చే 5200 కూడా ప్రతినెల ఇవ్వకుండా 7 ,8 నెలలకు ఒకసారి ఇస్తున్నారని ప్రతినెల బతికేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనం ఇస్తారని స్వీపర్లకు ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని వసతులు కల్పించాలన్నారు. 30, 40 ఏళ్ల నుంచి చాలీచాలని వేతనానికే పనిచేస్తూ రెగ్యులర్ అవుతుందని ఆశలతో ఉన్నారన్నారు. ఉద్యోగ భద్రత కోసం జీతాల పెంపు కోసం పోరాటానికి సిద్ధం కావాలన్నారు. గోపాల్ గౌడ్ శోభారాణి రమేష్ అభిమన్యు మన్నెమ్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి లేని సమాజ నిర్మాణం లయన్స్ క్లబ్ లక్ష్యం



**నల్లగొండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
:లయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా నిత్యం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు అదనంగా ఈ సంవత్సరం మెంటల్ హెల్త్ & వెల్‌బీయింగ్, హంగర్ సర్వీస్, పర్యావరణ పరిరక్షణ అనే మూడు సేవా వారాలను ప్రత్యేకంగా చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 14 లక్షల మంది లయన్స్ సభ్యులు ఈ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని నిర్ణయించారు.జనవరి 3 నుండి 11 వరకు జరగనున్న హంగర్ సర్వీస్ వారాన్ని “ఆకలి లేని సమాజ నిర్మాణం” అనే లక్ష్యంతో జిల్లా 320జు గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల చీ+ కాలేజీలో లయన్స్ సర్వీస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది లయన్స్ సభ్యులు హంగర్ సర్వీస్‌కు సంబంధించిన ఫ్లెక్సీలతో ర్యాలీగా క్లాక్ టవర్ సెంటర్ వరకు చేరుకున్నారు.లయన్స్ క్లబ్ సభ్యులు గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగుల సహాయకులకు నిత్యం జరుగుతున్న అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న లయన్స్ ఇంటర్నేషనల్ హంగర్ సర్వీస్ వారాన్ని జిల్లా గవర్నర్ లయన్ మదన్ మోహన్, జిల్లా హంగర్ సర్వీస్ వీక్ కోఆర్డినేటర్ లయన్ దశరథ జెల్లా ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబు రావు విచ్చేశారు. జిల్లా హంగర్ సర్వీస్ మెంటార్ లయన్ భీమయ్య జగిని, డిస్ట్రిక్ట్ 320డీ గవర్నర్ లయన్ అమర్నాథ రావు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంధాని శ్రీనివాస్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె.వి. ప్రసాద్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ రామకృష్ణ చిలుకూరి, జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ రవీందర్ రావు బాచుపల్లి, జిల్లా మిషన్ 1.5 కోఆర్డినేటర్ లయన్ శివశంకర్ రావు సింహాద్రి, లయన్ అంజి రెడ్డి ఏదుళ్ల తదితరులు పాల్గొన్నారు.నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ లెప్రసీ కాలనీలో 100 కుటుంబాలకు అన్నవితరణ నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి నల్లగొండ పట్టణంలోని 19 లయన్స్ క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మరియు సభ్యులు హాజరయ్యారు.

## కలెక్టర్ ఆదర్శ సురభి చేతుల మీదుగా "ఖాళీకుర్చీ" ఆసక్తికరమైన టైటిల్&తప్పక చదువుతా- కలెక్టర్



**వనపర్తి జనవరి 03:( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి, రచయిత గంగవరం రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తాను రచించిన "ఖాళీకుర్చీ" పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా అధ్యక్షులు స్వామి కలెక్టర్ ఆదర్శ సురభికితెలియజేశారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జర్నలిస్టులందరికీ తన తరఫున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుస్తకాన్ని పరిశీలించిన కలెక్టర్ "టైటిల్ చూసేచదవాలనిపిస్తోందిని. తక్కువ పేజీలలోనే ఆకర్షణీయంగా ఉంది" అంటూ ప్రశంసించారు. పుస్తకాన్ని తప్పకుండా చదువుతానని పేర్కొంటూ, తన ఛాంబర్‌లో "ఖాళీకుర్చీ" పుస్తకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "ఖాళీకుర్చీ పుస్తకం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతలను గుర్తు చేస్తూ, బాధితుల పట్ల స్పందన కలిగించే ఆలోచనాత్మక రచన" అని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, సామాజికవేత్త గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు బంకల రవీందర్, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సుజిత్ విష్ణు, ప్రవీణ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆమె కృషి చిరస్మరణీయం

**- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**





**వనపర్తి జనవరి 03( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చేసిన సేవలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గుర్తు చేస్తూ సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల విద్యా అభ్యున్నతికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. సత్యశోధక సమాజం ద్వారా కుల వివక్ష, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడుతూ మహిళా సాధికారతకు బాటలు వేశారని తెలిపారు. స్త్రీ విద్య, దళిత అభ్యున్నతికి అంకితమైన ఆమె జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొంటూ సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి జనవరి 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది- బిఆర్ఎస్వి



**వనపర్తిజనవరి 03( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
వనపర్తిలోని బీఎస్సీ అగ్రికల్చర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్, పట్టణ యువజన అధ్యక్షులు సూర్యావంశం గిరి ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లను పక్కా ప్రణాళికతో ఇతర కళాశాలలకు డైవర్ట్ చేశారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో వనపర్తికి తీసుకొచ్చిన ఈ కళాశాలను నిర్వీర్యం చేస్తే ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.

# అక్షరాల -తల్లి సావిత్రిబాయి పూలే ప్రిన్సిపాల్ ఏ అపర్ణ





**నల్లగొండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల నందు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఏ అపర్ణ మాట్లాడుతూ సావిత్రీబాయి ఫూలే 19వ శతాబ్దపు భారతదేశంలో మహిళల హక్కులు మరియు విద్యను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించిన సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియు కవయిత్రి. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, బాలికలకు, అణగారిన వర్గాలకు విద్యావకాశాలు కల్పించేందుకు అడ్డంకులు ఛేదించి అవిశ్రాంతంగా కృషి చేశారు. ఆమె భర్త జ్యోతిరావు ఫూలేతో కలిసి సావిత్రీబాయి భారతదేశంలో సామాజిక సమానత్వం యొక్క కొత్త శకానికి నాంది పలికేందుకు అణచివేత కుల మరియు లింగ నిబంధనలను సవాలు చేసిన సావిత్రీబాయి ఫూలే జనవరి 3, 1831న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగావ్ గ్రామంలో రైతుల కుటుంబంలో జన్మించారు. ఆమె మాలి వర్గానికి చెందిన లక్ష్మి మరియు ఖండోజీ నెవాసే పాటిల్‌ల పెద్ద కుమార్తె. 9 సంవత్సరాల చిన్న వయస్సులో, సావిత్రీబాయి 12 ఏళ్ల జ్యోతిరావు ఫూలేతో ఆనాటి ఆచారాల ప్రకారం వివాహం చేసుకున్నారు. సావిత్రీబాయి పెళ్లి నాటికి నిరక్షరాస్యురాలు. అయితే, ఆమె సహజసిద్ధమైన ఉత్సుకత మరియు సామర్థ్యాన్ని గుర్తించి, జ్యోతిరావు తన చిన్న భార్యను ఇంట్లో చదివించే బాధ్యతను తీసుకున్నాడు. అతని శిక్షణ మరియు ప్రోత్సాహంతో, సావిత్రీబాయి త్వరగా చదవడం మరియు వ్రాయడం నేర్చుకున్నారు. నేర్చుకోవడం పట్ల ఆమెకున్న అభిరుచి ఆమెను రెండు ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాల్లో చేరేలా చేసింది, మొదట అహ్మద్‌నగర్‌లోని సింథియా ఫర్రార్ అనే అమెరికన్ మిషనరీ నిర్వహించే సంస్థలో, తర్వాత పూణేలోని సాధారణ పాఠశాలలో చేరి బాలికల కోసం భారతదేశపు మొదటి పాఠశాలను ప్రారంభించడంవిద్యతో మరియు సాంఘిక సంస్కరణ కోసం ఉమ్మడి దృష్టితో సావిత్రీబాయి మరియు జ్యోతిరావు 1848లో భారతదేశంలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. పూణేలోని భిడే వాడాలో ఉన్న ఈ పాఠశాల వివిధ కులాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులతో ప్రారంభమైంది. బాలికల విద్య నిషిద్ధంగా పరిగణించబడుతున్న సమయంలో, యువ జంట సంప్రదాయవాద ఉన్నత వర్గాల నుండి తీవ్రమైన ఎదురుదెబ్బను ఎదుర్కొన్నారు. సావిత్రీబాయి తరచూ పదజాలంతో దుర్భాషలాడేవారు మరియు ఆడపిల్లలకు చదువు చెప్పించిన ఆమె "పాపం" కోసం రాళ్లు, మట్టి మరియు పేడతో కూడా కొట్టబడ్డారు. వ్యతిరేకతతో పట్టుదలతో సావిత్రీబాయి తన కర్తవ్యాన్ని కొనసాగించింది. పాఠశాలకు వెళ్లే మార్గంలో బురదతో తడిసిన తర్వాత మార్చుకోవడానికి ఆమె అదనపు చీరను తీసుకువెళ్లేది. ఈ జంట ప్రయత్నాలు త్వరలోనే ఫలించాయి మరియు 1851 చివరి నాటికి, వారు దాదాపు 150 మంది బాలికలతో మూడు పాఠశాలలను నడుపుతున్నారు. సావిత్రీబాయి వివిధ కులాలు మరియు నేపథ్యాల నుండి పిల్లలకు కూడా బోధించారు, ఈ ప్రక్రియలో భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యారు. అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించడంసమాజంలో అణచివేతకు, అన్యాయానికి విద్య లోపమే మూలకారణమని సావిత్రీబాయి, జ్యోతిరావు ఫూలే గుర్తించారు. వివక్షాపూరిత కుల వ్యవస్థ మరియు పితృస్వామ్యం యొక్క సంకెళ్ళ నుండి విముక్తి పొందడానికి విద్య ఒక శక్తివంతమైన సాధనం అని వారు విశ్వసించారు. ఫూలేలు అంటరాని కులాలకు తలుపులు తెరిచారు మరియు అగ్రవర్ణాలతో కలిసి నేర్చుకోవడానికి వారిని స్వాగతించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ జిల్లా నాయకులు కె.వీరాచారి, జిల్లా మహిళా కన్వీనర్ వరలక్ష్మి, జనరల్ సెక్రెటరీ ఏ శ్రీనివాస్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ సురేందర్ రెడ్డి, కోశాధికారి వి ఆర్ పటాలే, సంఘ నాయకులు సైదులు, మహిళా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే సేవలు మరువలేంలి కడ్తాల్ సర్పంచ్

**రాయికంటి బిక్షపతి**




**కడ్తాల్, జనవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల కేంద్రంలోని మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మూడ రవి ఆధ్వర్యంలో సామాజిక సంస్కర్త సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి,నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాల రూపకర్తని అన్నారు. భర్త జ్యోతిరావు ఫులేతో పాటు ఆమె బ్రిటిష్ పాలనలో భారతదేశం లో మహిళల హక్కుల అభివృద్ధి ముఖ్యపాత్ర పోషించిందన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప కవి అని అలాగే సంఘసంస్కర్త అని అన్నారు. అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. భారతదేశంలో మహిళల కోసం ఆమె పాటుపడిన కృషిని ఎప్పటికీ మర్చిపోలేని అన్నారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. నాటి సమాజంలో మహిళలను ఇంటికే పరిమితం చేసిన రోజుల్లో మహిళలు విద్యావంతులు కావాలని ఏకైక లక్ష్యంతో ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచారన్నారు. వీరి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వార్డు ఎర్రోళ్ల రాఘవేందర్, భానుకిరణ్, ముత్తి కృష్ణ, మంకీ మహేష్, నాగిల్ల మల్లయ్య, జాంగిర్ బాబా, కర్రోళ్ల రమేష్, కొప్పు కృష్ణ, మండల బీసీ సంక్షేమ సంఘము గౌరవ అధ్యక్షుడు వడ్డే రాజు, జహంగీర్ అలీ, కడారీ రమేష్, బీసీ సంక్షేమ శాఖ యువజన నాయకులు క్యామ రాజేష్, దేవేందర్ గౌడ్, వెంకటేష్, మిర్యాణం సంతోష్, బోళ్ల పాండు, మాధారం శ్రీకాంత్ గౌడ్, భూపాల్, సాయి, బాలరాజు, సాయిలు, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కద్దాల్, జనవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** మహిళా సాధికారత హక్కులకై పాటుపడిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని కడ్తాల్ మండల విద్యా వనరుల కేంద్రం లోని (టిఎస్ యూటీ ఎఫ్) మండల అధ్యక్షులు జంగయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఎంఈఓ నిర్మల, మండల అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ మహిళలకు చదువు నిరాకరించిన సనాతన మన స్మృతి దుర్మార్గపు కట్టుబాట్లను ప్రతి ఘటించి అందరి చదువుకు అడ్డురాలిగా నిలిచిన సావిత్రిబాయి మన దేశపు చదువుల తల్లి అనాగరిక సమాజాన్ని ఆధునిక సమాజం వైపు నడిపించడానికి సరైన ఆయుధం విద్య అని గుర్తించిన పూలే దంపతులు తమ మొత్తం జీవితాన్ని శూద్రులు మహిళల్లో విద్య వ్యాప్తి కోసం




ధార పోశారు. సావిత్రిబాయి పూలే అంటే చాలామంది మేధావులకు ఆమె కేవలం జ్యోతిబాపూలే భార్యగానే తెలుసు కానీ ఆమె సామాజిక అభ్యున్నతి కోసం చేసిన సహసాలు త్యాగాలు ఆమె జీవితాన్ని క్షుణంగా అధ్యయనం చేసిన వారికి తెలుస్తాయి.సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిని,గొప్ప రచయిత్రి మంచి వక్త .కులం పితృ స్వామి వ్యవస్థపై కలం యుద్ధం నడిపిన కవిత్రి.యుక్త వయస్సులోనే తన సౌకర్యాన్ని వదులుకొని అతిశత్రులకు అగ్రకులాల్లోని మహిళలకు అక్షర ప్రాణం నేర్పిన గొప్ప మానవతావాది . చదువు నేర్చుకోవడం సహజ హక్కు అని దానిని నిషేధించడం ఆధునిక సమాజానికి అడ్డుకట్ట వేయడమేనని మానసిక చట్టాల ఆకాంక్షలను ప్రతిఘటించి అందరికి చదువు కోసం అనునిత్యం పోరాడిన వీరనారి సావిత్రి. ఈ సందర్భంగా 80 మంది మహిళా ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ , జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఎంఈవో డి.నిర్మల, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు,మండల అధ్యక్షులు, జంగయ్య, ప్రధాన కార్యదర్శి, కృష్ణ, ఉపాధ్యక్షులు కౌశల్య, ఎం కౌశల్య, మండల కోశాధికారి :ఎస్ఎన్ మూర్తి, టిఎస్ యూటీ ఎఫ్ మండల నాయకులు రవి, రాజు, జంగయ్య, భీముడు, సామాజికవేత్త ఖయ్యూం అలీ మరియు మహిళా ఉపాధ్యాయునీయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అదిబట్లలోనే జిహెచ్ఎంసి కార్యాలయం కొనసాగించాలి




**అదిబట్ల, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అదిబట్ల సర్కిల్ పేరుతో ఉన్న జిహెచ్ఎంసి కార్యాలయాన్ని 10 కి.మీ దూరంలోని రాగనగూడెంకు తరలించే ప్రతిపాదనపై అదిబట్ల ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. సర్కిల్ పేరు అదిబట్ల అయితే కార్యాలయం కూడా అదిబట్లలోనే ఉండటం న్యాయం, ప్రజలకు సౌకర్యకరమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు అనువైన ప్రభుత్వ భూములు కూడా అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఈ అంశంపై శ్రీ ఈ. చంద్రశేఖర్ గౌడ్ నాయకత్వంలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందరూ ఏకమై అదిబట్ల కార్యాలయం అదిబట్లలోనే కొనసాగాలని తీర్మానించారు.ఈ విషయాన్ని రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని శేఖర్ మామ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడినందున కార్యాలయం అదిబట్లలోనే కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.సర్కిల్ పరిధిలోని అన్ని పార్టీల నాయకులు కలిసి ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించనున్నారు.



తెలంగాణ ఏఈవోల ఐక్యవేదిక క్యాలెండర్ ఆవిష్కరించిన వ్యవసాయ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్.

# ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయండి

**- తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ళ రాఘవేందర్**
**-సభకు ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, క్రాంతిదళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ హాజరు**

**కద్దాల్, జనవరి 3 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** కడ్తాల్ మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద ఆదివారం ఉదయం 9 గంటలకు యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకనందయూత్ అసోసియోషన్ ఆధ్వర్యంలో, కడ్తాల్ గ్రామ పంచాయతీ ప్రజలకు కృత జ్ఞాభివందనలతో నిర్వహించనున్న ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలని, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోల రాఘవేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాఘవేందర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన కడ్తాల్ గ్రామ పంచాయతీ



ఎన్నికల్లో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వార్డు సభ్యులుగా పోటీ చేసిన ముగ్గురు అభ్యర్థులను కడ్తాల్ గ్రామ ప్రజలు ఆదరించి గెలిపించారని, వారికి కృతజ్ఞతలు తెలిపేందుకే ఆత్మీయ అభినందన సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యోగ, ఆరోగ్య, ఆర్థిక, రాజకీయ పరంగా ఎదుగడంతో పాటు, ఆత్మగౌరవంతో ఉన్నత స్థానాలు అధిరోహించాలని చెప్పారు. సభకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, క్రాంతిదళ్ వ్యవస్థాపకులు పృథ్వీరాజ్ మరియు రాష్ట్ర స్థాయి నాయకులు మేధావులు హాజరు కానున్నారని తెలిపారు. సభలో కళాకారులచే ధూం ధాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు మేధావులు, నిరుద్యోగ యువతి యువకులు, మహిళలు, విద్యావంతులు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**మిర్యాలగూడ, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మిర్యాలగూడ జేఏసీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే బీసీ భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు నల్ల మేకల వెంకన్న ఆధ్వర్యం వహించారు.బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ మహిళా లోకానికి దిశానిర్దేశం చేసిన సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ఆమె మహిళా అభ్యుదయంతో సమాజానికి మేలు చేకూర్చారని కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర మహిళా టీచర్ డేగా జరపాలని గెజిటెడ్ విడుదల చేసినందుకు బీసీ జేఏసీ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపింది.కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్, పున్నా రాములు, భీమరాజు, అప్పారావు, ఏచూరి శ్రీనివాస్, బ్రహ్మం, రవి, ఆంజనేయులు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడు గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఎలిగేడు, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** స్త్రీల విద్యాభివృద్ధికై అహర్నిశలు కృషి చేసి దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఎలిగేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల సాధనకు విశేష కృషి చేశారని కొనియాడారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె 195వ జయంతి వేడుకలను నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, సీట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బూర్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గుడుగుల మహేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి అంజలి, వివిధ సంఘాల నాయకులు చింతకుంట మనోహర్ రావు, కట్ల తిరుపతి, కవ్వంపల్లి దుర్గయ్య, అడ్డగుంట తిరుపతి గౌడ్, బాసంపల్లి వినోద్, కోడూరి శ్రీనివాస్, కట్ల ప్రకాష్, పల్లె కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**ఎలిగేడు, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మండల కేంద్రంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువైద్యురాలు ఝాన్సీ తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా 620 పశువులు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్ కుమార్, గోపాల మిత్ర సమ్మయ్య, అసిస్టెంట్ శంకర్ యాదవ, సంఘం సభ్యులు బోయిని సతీష్ కుమార్, ఎలుక మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సంగెం రాజు



**ఇబ్రహింపట్నం జనవరి 03 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** : బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలం నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత, బీసీ సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

**యాచారం, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** :మేడిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ దేంది మధుకర్ రెడ్డిని కడ్తల్ మండలం పల్లెచెల్కకతండా గ్రామ పంచాయతీ నుంచి



కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా పోటీ చేసిన శ్రీను, గెలుపొందిన వార్డు సభ్యులు కలిసి మేడిపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు.గ్రామ అభివృద్ధి దిశగా కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్ కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# మండలంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం



**ఎలిగేడు, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీడీవో భాస్కర్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి, పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయాల సమర్పణ, జలజీవన్ మిషన్ అమలు, ఉపాధి హామీ కూలీలకు పనుల కల్పన వంటి అంశాలపై చర్చ జరిగింది.అలాగే రాబోయే రోజుల్లో నర్సరీలకు మట్టి సమకూర్చడం, ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయడం, గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో కిరణ్, పీఆర్ఎఈ రవీంద్రనాథ్, ఏపీవో సదానందం, హౌసింగ్ ఏఈ సాహిత్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎలిగేడు యువకులు.



**ఎలిగేడు, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎలిగేడు యువకులు కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని అనంతరం 35..19 కోట్ల టిటిడి నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా కృతజ్ఞతా భావంగా కొండగట్టు సమావేశంలో పాల్గొన్నారు. కొండగట్టుపోయిన వారిలో వంగ .సాగర్ సనాతని, చదల కార్తీక్, అడ్డగుంట ప్రదీప్ గౌడ్, కోట శ్రీకాంత్ ఉన్నారు.

## మహేశ్వరం మండల ఎస్సీ సెల్ సెక్రటరీగా బొల్లెపాక జంగయ్య నియామకం



**మహేశ్వరం,జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని గట్టుపల్లి గ్రామానికి చెందిన బొల్లెపాక జంగయ్యను మహేశ్వరం మండల ఎస్సీ సెల్ సెక్రటరీగా నియమించారు. మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రం అందజేయబడింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కార్యగరి శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ వత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శి కాప్పటి ఆంజనేయులు, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల రాజు, సరూర్నగర్ డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ సంతోష్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ నియామక కార్యక్రమం ఘనంగా సాగి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సమస్యలపై కమిషనర్ కి వినతి పత్రం



**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:ఆమనగల్లు మున్సిపాలిటి లోని పదకొండవ వార్డు ఆదర్శనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్న అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీరు పారిశుద్ధ్య వంటి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఖలీల్, అలీమ్, ఎన్ఎస్ యూ ఐ కార్యదర్శి ఫరీద్ , నాజర్, మహమ్మద్ రఫీ ,వలీ, డేవిడ్ పాస్టర్ , చంద్రశేఖర్ ,యాదయ్య మల్లేష్ ,చారి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌కి 25 వేల రూపాయల బహుమతి అందచేసిన కోళ్ల పడకల్ సర్పంచ్ చెంపంగి ప్రవీణ్





**మహేశ్వరం, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కోళ్ల పడకల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చెంపంగి ప్రవీణ్ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొని చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పదవ తరగతి టాపర్‌గా నిలిచే ప్రతి విద్యార్థికి 25 వేల రూపాయల బహుమతిని అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, తన సర్పంచ్ పదవీకాలంలో కొంతమందిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం లక్ష్యమని తెలిపారు.పోలీస్ శాఖలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఎంపిక సాధించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తానని, కష్టపడి చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకునేలా సహకరిస్తానని చెంపంగి ప్రవీణ్ స్పష్టం చేశారు.

# లష్కర్ గూడ బ్రిడ్జిపై డాంబర్ రోడ్డు పనులు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల లష్కర్ గూడ గ్రామంలో బ్రిడ్జి పై వర్షాల కారణంగా మట్టి తేలిపోవడంతో రహదారి దెబ్బతింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రహదారిని శుభ్రపరచి డాంబర్ రోడ్డు వేసే పనులు చేపట్టారు.ఈ పనులను నూతనంగా ఎన్నికైన లష్కర్ గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లే ఐలయ్య, ఉప సర్పంచ్ కరిమెల రాజు, వార్డు సభ్యులు సిద్ధగోని మధుసూదన్, గుండె శివకుమార్, సిద్ధగోని యాదయ్య, గుండె కవిత, సుధాకర్ తదితరులు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా ఇన్చార్జ్ పల్లాటి రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం కాంసెన్సీ అధ్యక్షుడు గుండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా మహిళ ఇన్చార్జ్ కంబాలపల్లి శాంతక్క, కాంసెన్సీ ఇన్చార్జ్ బంగారిగల్లా మహేందర్, కొండు రఘుపతి, సీనియర్ నాయకులు మహేష్, చెరుకు కరుణాకర్, గడుసు ప్రవీణ్, వద్ది గల బాబు, పట్నం రమేష్ కుర్మా, మల్లెల రఘు, మేతరి కుమార్, చింతపట్ల సతీష్, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులను సన్మానించిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న అధికారులను కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ తన కుమారుడు బక్కని రవి మాదిగతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, మహేశ్వరం ఏఈ చక్రపాణి తదితర అధికారులను శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని, రెవెన్యూ మరియు కరెంటు సమస్యల పరిష్కారంలో అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బక్కని రాజు, కొండని కుమార్, పెంజర్ల భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# శబరి యాత్రకు బయలుదేరిన స్వాములకు ఆర్థిక సహాయం



**మహేశ్వరం, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శనివారం ఉదయం అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం అయ్యప్ప మాల ధరించిన భక్తులు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరిన సందర్భంలో గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్ ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులందరూ సురక్షితంగా వెళ్లి రావాలని ఆకాంక్షిస్తూ, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు.

## శంషాబాద్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**శంషాబాద్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌కు సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో సన్మానం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని కూడా విద్య అనే ఆయుధంతో సమాజాన్ని మార్చిన గొప్ప పోరాట యోధురాలిగా నిలిచారని పేర్కొన్నారు.ఈరోజు మనం పొందుతున్న విద్యా హక్కులు, సమానత్వ భావనలన్నీ సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల త్యాగ ఫలితమేనని ఆయన అన్నారు. ఆమె ఆలోచనలను విద్యార్థులు ఆచరణలో పెట్టి, సామాజిక మార్పుకు కారకులుగా మారాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, టిఎస్ఎస్ఓ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

## యాచారం సిఐ కి ఘనంగా సన్మానం



**ఇబ్రహింపట్నం ,జనవరి 03( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి ఉత్తమ సిఐగా ఎంపికైనందున యాచారం గ్రామపంచాయతీ సర్పంచ్ మస్కు అనిత , ఉప సర్పంచ్ మరియు కుమ్మరిగూడెం మంగ మర్యాద పూర్వకంగా కలిసి సిఐ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోఒకటో వార్డు సభ్యులు మారోజు ప్రదీప్ , వైష్ణవి, రమేష్ , పసుపు యాదయ్య , శ్రీకాంత్ , వెంకటేష్ పొదిలి , బేగం సాజిత్ పాషా వార్డు సభ్య లు ఉన్నారు

## లష్కర్ గూడ సర్పంచ్ ఐలయ్య యాదవ్‌ను సన్మానించిన గడ్డి అన్నారం మార్కెట్ వైస్ చైర్మన్



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని లష్కర్ గూడ గ్రామ సర్పంచ్ ఐలయ్య యాదవ్‌తో పాటు వార్డు సభ్యులు గుండె శివకుమార్, గుండె కవిత, సుధాకర్‌ను గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మునుకుంట్ల శ్రీధర్, గుండె నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆసిఫ్, నాయకులు సుర్వి రాజు, సుర్వి శివరామకృష్ణ, మహమ్మద్ కాసిం, గిరీష్, అశోక్, ఆల్లె బాలకృష్ణ, గంగన్ లక్ష్మణ్, గంగన్ రాము తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హయత్‌నగర్ మండల కేంద్రంలో పారంద స్వామి ఎర్ర రవీందర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారాలో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే చిన్ననాటి నుంచే కుల అసమానతలతో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ విద్యనే ఆయుధమని భావించి, భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకొని, 1848లో దేశంలోనే తొలి మహిళా పాఠశాలను ప్రారంభించి స్త్రీలకు విద్యా అవకాశాలు కల్పించిన ఘనత ఆమెదేనని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో సోమిడి శేఖర్ రెడ్డి, సుక్క బాబా యాదవ్, బీసీ సంఘం నాయకులు ఎత్తరి భీమ్ రాజు, నరసింహ కురుమ, బర్రె రాజ్ కుమార్, మహిళా నాయకురాలు పార్వతమ్మతో పాటు అనేక మంది మహిళలు పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## వంగూరు మండలంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**వంగూర్, జనవరి 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.గ్రామ సర్పంచ్ క్యామ మల్లన్న మాట్లాడుతూ సమాజంలో స్త్రీల కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో బాలికల కోసం పాఠశాలను స్థాపించి విద్యా అవకాశాలు కల్పించిన ఏకైక ఉపాధ్యాయురాలు ఆమెనేనని గుర్తుచేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే సంకల్పంతో ఆమె చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాడుగుల రామస్వామి, వార్డు సభ్యులు లక్ష్మయ్య, ఉదయ్ కిరణ్, సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా,గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే బాటలు: ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ గోప్యా నాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. స్త్రీ జనోద్ధరణ కోసం, మహిళలకు విద్యను అందించడం కోసం ఆమె చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. సమాజంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా మహిళా విద్య కోసం పోరాడిన ధీశాలి ఆమె అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకుని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.మహిళా ఉపాధ్యాయులకు సన్మానం:సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళా లోకానికి ఆదర్శంగా నిలుస్తున్న వారి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంచార్జ్ హెడ్మాస్టర్ భూక్య నాగేశ్వరరావు, పల్లె వెంకటయ్య, లింగయ్య, ఆకాశపు లక్ష్మీ, కేతావత్ సర్దార్ సింగ్ రాథోడ్, శ్రీనివాస్, వింజమూరి శ్రీనయ్య, వేణు, సంకు శోభన్ బాబు, రమావత్ వాసవి, పగిళ్ళ పుష్పలత, పాఠశాల సిబ్బంది కాశమ్మ, యాదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్లగొండ జిల్లా,డిండి మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ 1& 2ఆధ్వర్యంలో కళాశాలలో సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న వాణిజ్యశాస్త్ర అధ్యాపకురాలు జ్యోతి శ్రీ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళ అభ్యుదయానికి సావిత్రి జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని మొట్టమొదటిసారిగా మహిళలకు చదువు చెప్పి విద్యావంతలను తీర్చిదిద్దారని తెలియజేశారు. ఆమని స్ఫూర్తిగా తీసుకొని మన కళాశాలలోని విద్యార్థినులు మంచి స్థాయిలో ఉండాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో ఎన్ .ఎస్.ఎస్.ప్రోగ్రాం అధికారులు యం.సంతోష్ కుమార్, వై.కృష్ణయ్య మరియు అధ్యాపకులు జే.పాండురంగయ్య, ఆంజనేయులు,శ్రీరాములు హనుమంతు, లింగస్వామి , రెడ్యా నాయక్ ,పుష్పగిరి ,ప్రేమానందం ,మణికంఠ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**డిండి జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఐదు నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిండి గురుకుల ప్రిన్సిపాల్ వై శిరీష తెలిపారు. జనవరి 21 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి. లయన్ జిల్లా గవర్నర్



**మహేందర్ రెడ్డి నీలగిరి ఎక్స్ ప్రెస్, ఆమనగల్లు**
లయన్ జిల్లా గవర్నర్ లయన్ గడ్డం మహేందర్ కుమార్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 3 నుండి 11వ తేది వరకు ఉచిత అన్నదాన ప్రసాద సేవా కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 52 మంది రోగులకు పండ్లు, బ్రేడ్లు, పాలు అందజేసారు. లయన్ సభ్యులు జంగయ్య కడ్తాల్ మండల ప్రధానోపాధ్యాయులు సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి రోగులకు అందజేశారు.. ఈ సంధర్భంగా క్లబ్ అధ్యక్షులు గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ...పేద ప్రజల ఆకలి తీర్చడం లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని, ఆకలితో అలమటిస్తున్న వారికి లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని ఆయన అన్నారు. క్లబ్ సభ్యుల సహకారంతోటి అన్నదాన కార్యక్రమాలను ఈనెల 3 నుండి 14 వరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు జిల్లా చైర్మన్లు యాదయ్య గుప్త, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎంగలి, బాల క్రిష్ణ,క్లబ్ సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, అల్లాజీ గౌడ్, సుధీర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మంజుల దేవి, హెల్త్ సూపర్ వైజర్, తిరుపతి రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి, క్లబ్ పీఆర్వో పాష తదితరులు పాల్గొన్నారు

## గణిత శాస్త్ర ప్రదర్శన దత్తాంశ సేకరణ విభాగంలో తృతీయ బహుమతి



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2026 జిల్లా డైట్ కళాశాల నల్లగొండ లో జరుగుతున్న కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లెపల్లి విద్యార్థుల గణిత శాస్త్ర ప్రదర్శన దత్తాంశ సేకరణ విభాగంలో మా పాఠశాల విద్యార్థి డి అశోక్ ,ఏడవ తరగతి జిల్లాస్థాయిలో తృతీయ స్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి చే బహుమతి అందుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు విద్యార్థిని అభినందించారు. గైడ్ టీచర్ కట్టెబోయిన శ్రీనివాసులు స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) జడ్.పి.హెచ్.ఎస్ కొండమల్లేపల్లి , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా అభినందించి ,సంతోషం వ్యక్తం చేశారు.

## ఇన్స్పైర్ మానక్ లో మోడల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్గొండ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025-2026 జిల్లా కేంద్రంలో డైట్ కళాశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మానక్ ఇన్స్పైర్ నుండి డిండి మండల కేంద్రంలో గల పియం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మరియు కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు. జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి చేతులు మీదుగా బహుమతిని అందుకున్నారు. బహుమతి పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, సైన్స్ అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గైడ్ టీచర్స్ గా డాక్టర్ కే శ్యాంసుందర్, ఈ చెన్నయ్య పాల్గొన్నారు పాల్గొన్నారు

### ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చాట్ల రమాదేవిరాములురైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి అని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రోడ్డును అడ్డుకున్న రైతులు







**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ మూడో వార్డు సాకిబండ తండాలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు ను సర్వే చేపట్టడం జరిగింది . సర్వేలో పాల్గొన్న అధికారులు రెవెన్యూ అధికారులు తప్ప మిగతా శాఖల అధికారులు లేకుండా జరిగింది.సర్వేను అసంపూర్తిగానే కిలోమీటర్ వరకు సర్వే చేయడం జరిగింది. మిగతా కిలోమీటర్ సాకిబండ తండవాసులు నిలిపివేయడం జరిగింది . బాధితులకు ఇవ్వాల్సిన డిమాండ్ నెరవేర్చిన తర్వాతనే భూ సర్వే చేపట్టాలని అధికారులను రైతులు నిలదీయడం జరిగింది. అధికారులతో పాటు పోలీసులు జోక్యం చేసుకొని పై అధికారులతో మాట్లాడి మరోసారి భూ సర్వే చేపడతామని చెప్పడం జరిగింది. సర్వేల్లో అన్ని శాఖల వాళ్ళు ఉండాలి కానీ అందులో కొన్ని శాఖల అధికారులు లేరు. రైతులు కూడా సహకరించకపోవడం జరిగింది. బాధితుల డిమాండు ఒక్క ఎకరానికి కోటి రూపాయలు, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. ఫ్యూచర్ సిటీలో 500 గజాలలో ప్లాట్లను మంజూరు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం నుండి కలెక్టర్ నుండి స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతనే మా భూములను మేమే సంపూర్ణంగా ఇస్తామని రైతులు తెలియజేయడం జరిగింది . కానీ అధికారులు ఏదో ఒక రకంగా రైతులను పోలీసు బలగంతో భయపెట్టి భయ ప్రాంతులకు గురిచేసి భూ సర్వే చేపట్టాలని చూస్తుంది.కానీ ప్రభుత్వానికి రైతుల నుండి ఒకటే డిమాండు వ్యక్తం అవుతుంది. మాకు న్యాయపయ పరమైన డిమాండ్లను నెరవేర్చిన తర్వాతనే భూములను ఇస్తాము. లేని ఎడల మా ప్రాణాలు కోల్పోయిన పర్వాలేదు కానీ,మా భూములను ఇవ్వలేమని చెప్పడం జరిగింది. అధికారులు భూమిని సర్వే చేయడానికి రావడం జరిగింది. దానిని వ్యతిరేకించిన రైతులు చెన్నంపల్లి నుండి ఆకుతోట పల్లి గేటూ వరకు రెండు కిలోమీటర్ల అవుతుంది. ఒక కిలోమీటర్ మాత్రమే భూ సర్వే చేయడం జరిగింది.తర్వాత తండవాసులు సర్వేను నిలిపివేయడం జరిగింది. మాకు న్యాయపరమైన మా హక్కులను మా డిమాండ్లను నెరవేర్చిన తర్వాత మా భూములు ఇస్తాము కానీ మా డిమాండ్ నెరవేర్చక ముందే మా భూములను ఇవ్వలేమని రైతులు చెప్పడం జరిగింది. దానితో రెవెన్యూ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ వారు మిగతా డిపార్ట్మెంట్ అధికారులు వెనుది రగడం జరిగింది. మాకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతనే భూములను ఇవ్వడం జరుగుతుందని రైతులు స్పష్టంగా చెప్పడం పేర్కొన్నారు.

# సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసినది సావిత్రిబాయి పూలే

**-భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు.బిమాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి**



**దేవరకొండ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి సావిత్రిబాయి పూలే అన్నారు.శనివారం మాల మహానాడుదేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన గొప్ప ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే అని ఆయన అన్నారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు.కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అన్నారు.సావిత్రి భాయ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్క మహిళా ఉపాధ్యాయినిలు కృషి చేయాలన్నారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి భాయ్,తన భర్తతో కలసి1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు.కుల వ్యవస్థకు,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని గుర్తు చేశారు.నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని కొనియాడారు.ఆమె ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పాటు పడాలని పిలుపునిచ్చారు.

# వంద కోట్ల స్కామ్..

## మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ



**న్యూఢిల్లీ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పశ్చిమ బెంగాల్ లో అధికార టీఎంసీపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. మమతా బెనర్జీ ప్రభుత్వం రూ.100 కోట్ల స్కాంకు పాల్పడిందని ఆరోపించింది. పశ్చిమ బెంగాల్ లోని మాల్దా జిల్లాలో వరద బాధితులకు అందించాల్సిన సాయంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాల్ని బీజేపీ వెల్లడించింది.కోల్ కతా హైకోర్టుకు కాగ్ సమర్పించిన 700 పేజీల నివేదిక ఆధారంగా బీజేపీ ఈ ఆరోపణలు చేసింది. వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శించింది. బీజేపీ చెబుతున్న కాగ్ నివేదిక ప్రకారం.. 6,965 మంది బాధితులు అనేకసార్లు వరద సాయం పేరిట నగదు పొందారు. కొందరి బ్యాంకు అకౌంట్లలోకి రెండు నుంచి 42 సార్లు వరద సాయం డబ్బులు క్రెడిట్ అయ్యాయి. అసలు నష్టమే జరగని కొన్ని నిర్మాణాల మరమ్మతులకు రూ.7.5 కోట్లు చెల్లించారు. ప్రభుత్వ వేతనాలు పొందుతున్న వారికి కూడా సాయం అందింది. వరద సాయం కోసం దరఖాస్తే చేయని మరికొందరికి కూడా డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయి. టీఎంసీతో సంబంధం ఉన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దీని ద్వారా లబ్ధి పొందారని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతో దీనికి సంబంధించి పత్రాలు మాయం చేస్తున్నారని బీజేపీ అంటోంది. మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని లూటీ చేస్తోందని బీజేపీ విమర్శించింది. టీఎంసీ దీనికి సమాధానం చెప్పాలని, ఈ ఏడాది మమతను బెంగాల్ ప్రజలు ఇంటికి పంపిస్తారని కూడా బీజేపీ విమర్శించింది.

# బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు..?



**న్యూఢిల్లీ - జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తమిళ స్టార్ హీరో విజయ్ స్థాపించిన టీవీకే (తమిళగ వెట్రి కళగం) పార్టీ ఈ ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోతుంది. ఈ నేపథ్యంలో టీవీకే ఒంటరిగాపోటీచేస్తుందా లేక మరో పార్టీతో పొత్తు పెట్టుకుంటుందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నిస్తున్నట్లుతెలుస్తోంది. దీనిపై టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు అని చెప్పారు. రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని,మత తత్వానికి వ్యతిరేకమని తెలిపారు.అందుకే రెండు పార్టీలు సహజ భాగస్వాములని, తమ అధినేత విజయ్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులని కూడా గెరాల్డ్ అన్నారు. అయితే, రెండు పార్టీలు కలిసి పనిచేసే విషయంలో కొన్ని సమస్యలున్నాయని, ముఖ్యంగా తమిళనాడు కాంగ్రెస్ విభాగంతో ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. “భవిష్యత్ లో టీవీకే, కాంగ్రెస్ కలిసి పనిచేయొచ్చు. అయితే, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై టీవీకేతో చర్చించేందుకు అడ్డు పడుతుండొచ్చు” అని గెరాల్డ్ అభిప్రాయపడ్డారు. కాగా, రెండు పార్టీల పొత్తు గురించి ఇటీవల ప్రచారం జరుగుతోంది.గత నెలలో జరిగిన టీవీకే సమావేశానికి కొందరు కాంగ్రెస్ నేతలు కూడా హాజరవ్వడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లైంది. ఒకవేళ టీవీకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే బీజేపీ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు టీవీకేతో పొత్తు కోసం తమిళనాడులోని ఏఐఏడీఎంకే పార్టీ కూడా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# భారీ పేలుళ్లతో దద్దరిల్లిన వెనెజువెలా..

**వీధుల్లోకి పరుగులు తీసిన జనం**



**న్యూఢిల్లీ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమెరికా, వెనెజువెలా దేశాల మధ్య ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరాయి. తాజాగా భారీ పేలుళ్లతో వెనెజువెలా దద్దరిల్లింది. రాజధాని కరాకస్ లో పేలుళ్లు సంభవించాయి. శనివారం తెల్లవారుజామున దాదాపు ఏడు చోట్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. అంతేకాదు, కరాకస్‌పై తక్కువ ఎత్తులో విమానాలు గర్జించాయి. ఈ శబ్దాలతో స్థానికులు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వీధుల్లోకి పరుగులు తీశారు.నికోలస్ మడురో ప్రభుత్వాన్ని ఆర్థికంగా దెబ్బతీసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే వెనిజువెలా చుట్టూ కరేబియన్ సముద్రంలో భారీ ఎత్తున సైన్యాన్ని మోహరించారు. ఇక మాదకద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో కొంతకాలంగా వెనెజువెలాను అమెరికా టార్గెట్ చేసింది. పసిఫిక్, కరేబీయన్ సముద్రాల్లో డ్రగ్స్‌ను తరలిస్తున్న పడవలు, ఆయిల్ ట్యాంకర్‌లు, జలాంతర్గాములపై దాడులు చేస్తోంది. ఈ పరిణామాల వేళ తాజా పేలుళు చోటు చేసుకోవడం గమనార్హం.

# ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యత



**న్యూఢిల్లీ జనవరి 03.(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ రాజధానిలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఈరోజు ఉదయం 9 గంటల సమయానికి 240 వద్ద ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయి. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో శనివారం కనీస ఉష్ణోగ్రతలు 8.1 నమోదయ్యాయి. ఇది సీజన్ సగటు కంటే 1.2 డిగ్రీలు ఎక్కువ అని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఢిల్లీలోని పాలెం 7.9 డిగ్రీలు, లోధి రోడ్డు 8 డిగ్రీలు, రిడ్జ 9 డిడ్రీలు, అయాన్ నగర్ 6.9 డిగ్రీలు మేర కనీస ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## బిజినెస్

# రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం..

### డిసెంబరులో భారీ వసూళ్లు

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ (జ+రూ) వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ ద్వారా అత్యధికంగా




రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి. మరోవైపు, డిసెంబరులో జీఎస్టీ రిఫండుల రూపంలో రూ.28,980 కోట్లను ప్రభుత్వం వెనక్కి చెల్లించింది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40 శాతం వంటి కొత్త పన్నుల శ్లాబులు ప్రవేశపెట్టినప్పటికీ, పొగాకు, పాన్ మసాలా వంటి వాటిపై సెస్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి కొన్ని వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వసూళ్లు పెరగడం విశేషం. ఇదే సమయంలో, పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవలి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) చట్టం-2025 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ చట్టం పొగాకు ఉత్పత్తులపై కొత్త ఎక్సైజ్ సుంకం రేట్లను నిర్దేశిస్తుంది. దీనితో పాటు, పాన్ మసాలా తయారీపై సెస్ విధించే హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, 2025 కూడా అదే తేదీ నుంచి అమల్లోకి రానుంది.

## మగువలకు శుభవార్త..

**పతనమవుతున్న బంగారం, వెండి ధరలు.. ఎంత తగ్గిందంటే..!**



కొత్త సంవత్సరం మొదటి వారంలో బంగారం, వెండి ధరలు గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూశాయి. ఇండియా బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ డేటా ప్రకారం ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరలు కూడా తగ్గాయి. ఐదు రోజుల ట్రేడింగ్‌లో బంగారం 10 గ్రాములకు రూ.1,990 వరకు తగ్గింది. అదే సమయంలో వెండి కూడా భారీగానే తగ్గింది. పది గ్రాములకు రూ.890 వరకు తగ్గింది.అయితే ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 380 రూపాయలు తగ్గింది. అలాగే 22 క్యారెట్లపై 280 రూపాయల వరకు తగ్గుముఖం పట్టింది. ఇక వెండి విషయానికొస్తే.. ఇక్కడ మాత్రం భారీగా తగ్గింది. కిలో వెండిపై ఏకంగా 4000 రూపాయల వరకు దిగి వచ్చింది.ప్రస్తుతం ధరలు:24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,820 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,24,500 వద్ద ట్రేడవుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర తగ్గిన తర్వాత రూ.2,40,000 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో రూ.2,56,000 వద్ద కొనసాగుతోంది.దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,970 గా నమోదవగా, కిలో వెండి ధర రూ.2.40 లక్షల వద్ద స్థిరంగా ఉంది. దేశంలోని వివిధ ప్రధాన నగరాల్లో పన్నులు మరియు రవాణా ఖర్చుల దృష్ట్యా ఈ ధరల్లో స్వల్ప మార్పులు కనిపిస్తున్నప్పటికీ, మొత్తంగా బులియన్ మార్కెట్ నేడు నష్టాల్లోనే ముగిసింది. రానున్న రోజుల్లో గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకులను బట్టి ఈ ధరలు మరింత మారే అవకాశం ఉంది.

# బిగ్ షాక్.. భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర

కొత్త సంవత్సరం ప్రారంభం వేళ కేంద్రం గ్యాస్ ధరలను కేంద్రం సమీక్షించింది. ప్రతీ నెలా ఒకటో తేదీన పెట్రో ఉత్పత్తులుడ ఎల్పీజీ ధరల పైన సమీక్ష లో కొత్త ధరలను ఖరారు చేస్తారు. అందులో భాగంగా 2026 జనవరి 1న గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.111 లు పెంచాయి. అయితే.. గృహ అవసరాలకోసం వినియోగించే సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పూ లేదు. ఈ పెంపుదల వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ల కే పరిమితం చేసారు. డొమెస్టిక్ గ్యాస్ పైన ఎలాంటి పెంపు లేదు. పెరిగిన ధరల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది.



# న్యూజిలాండ్ సిరీస్‌లోనూ షమీకి నిరాశే..

## ఇక కెరీర్ ముగిసినట్టే..?

ఒకప్పుడు భారత జట్టు ప్రధాన పేస్ అస్త్రమైన పేసర్ మహమ్మద్ షమీ కి మరోసారి చుక్కెదురైంది. దేశవాళీ క్రికెట్‌లో వికెట్లు తీస్తూ నిలకడగా రాణిస్తున్నా సరే అతడిని సెలెక్టర్లు పట్టించుకోవడం లేదు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు శనివారం ఎంపిక చేసిన స్క్వాడ్‌లో ఈ స్పీడ్‌స్టర్ పేరు లేదు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో షమీకి చోటు దక్కుతుందని అందరూ అనుకున్నారు. కానీ, సెలెక్టర్లు మాత్రం మరోసారి ఈ దిగ్గజ బౌలర్‌కు అన్యాయం చేశారు. దాంతో.. ఇక అతడి కెరీర్ ముగిసిందనే వార్తలు వినిపిస్తున్నాయి.ఒకప్పుడు ప్రధాన పేసర్‌గా టీమిండియా విజయాల్లో కీలకమైన షమీ ఇప్పుడు ఒక్క ఛాన్స్ కోసం చకోర పక్షిలా నిరీక్షిస్తున్నాడు. మూడేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్న ఈ వెటరన్ బౌలర్.. జట్టుకు దూరమై రెండేళ్లు అవుతోంది. మోకాలి సర్జరీ నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించిన షమీకి సెలెక్టర్లు చుక్కలు చూపిస్తున్నారు.ఇటీవల



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ , విజయ్ హజారే ట్రోఫీ(ఎఱయిఖఎ ఝఓఝతీవ ఎతీశీజూష్ట్రఎ)లో ఐదు మ్యాచుల్లో 12 వికెట్లతో చెలరేగాడీ స్పీడ్‌స్టర్. దాంతో.. ఐసీసీ టోర్నీల్లో నిప్పులు చెరిగే షమీని వన్డే ప్రపంచకప్ కోసమైనా న్యూజిలాండ్ సిరీస్‌కు ఎంపిక చేస్తాడని ఊహించారంతా. కానీ, బుమ్రా బదులు సిరాజ్‌కు ఓటేసిన సెలెక్టర్లు హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్‌లను తీసుకున్నారు. అంతే.. ఈసారైనా టీమిండియాకు ఆడే అవకాశం వస్తుందని భావించిన షమీ కలలు కల్లలయ్యాయి.

**ఫిట్‌గా లేడని..**

స్వదేశంలో వన్డే ప్రపంచకప్ ముగిశాక.. మోకాలి గాయం నుంచి కోలుకున్న షమీ.. నిరుడు ఆస్ట్రేలియా పర్యటనతో పునరాగమనం చేయాలని అనుకున్నాడు. కానీ, అతడికి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ (ూఱఱ చాస్త్రుతీఝతీ) భారీ షాకిచ్చాడు. ఫిట్‌నెస్ లేనందునే తనను ఎంపిక చేయలేదని అగార్కర్ చెప్పడంపై షమీ మండిపడ్డాడు. రంజీ ట్రోఫీ లో బెంగాల్ తరఫున తొలి మ్యాచ్‌లోనే నాలుగు వికెట్లతో చెలరేగాడు.నేను ఫిట్‌గాలేనని, ఫామ్‌లో లేనని చీఫ్ సెలెక్టర్ అంటున్నాడు. ఒకవేళ ఫిట్ నిరూపించుకొని ఉంటే ఆసీస్ పర్యటనకు తీసుకునేవాళ్లమని కూడా ఆయన అన్నాడు. కానీ, నేను ఫిట్‌గానే ఉన్నా. ఆయనకు తోచిన విధంగా నా గురించి మాట్లాడుతున్నాడు. మీరు నా బౌలింగ్ చూశారు. బెంగాల్ విజయంలో కీలకపాత్ర పోషించాను. నా ఫిట్‌నెస్‌కు మీరే సాక్ష్యం' అని మ్యాచ్ అనంతరం అగార్కర్‌కు కౌంటర్ ఇచ్చాడు భారత సీనియర్ పేసర్.

# ఒకే ఓవర్లో 6, 6, 6, 6, 6, 4..

## తొలి శతకంతో రెచ్చిపోయిన పాండ్యా..!

: భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి రెచ్చిపోయాడు. ఈమధ్యే దక్షిణాఫ్రికాపై మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన పాండ్యా.. విజయ్ హజారే ట్రోఫీ లోనూ పూనకం వచ్చినట్టు చెలరేగాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో విధ్వంసక ఆటతో మొట్టమొదటి సెంచరీ బాదేశాడీ హిట్టర్. బరోడా తరఫున బరిలోకి దిగిన ఈ చిచ్చరపిడుగు విదర్భ బౌలర్లకూ చుక్కలు చూపిస్తూ 68 బంతుల్లోనే శతక గర్జన చేశాడు.హిట్టర్లందు హార్దిక్ పాండ్యా వేరయా అనే మాట మనకు తెలిసిందే. ముఖ్యంగా టీ20లు అంటే చాలు తనలోని విధ్వంసక ఆటగాడిని బయటకు తీసుకొస్తాడీ క్రికెటర్. ఆసియా కప్ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో పునరాగమనం చేసిన అతడు వస్తూ వస్తూనే అర్ధ శతకంతో రెచ్చిపోయాడు.అనంతరం సఫారీలకు తన



బ్యాట్ పవర్ చూపించిన పాండ్యా.. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ ఊచకోత కోశాడు. విదర్భ బౌలర్లను హడలెత్తించిన బరోడా స్టార్.. స్పిన్నర్ రెఖాడే వేసిన 39వ ఓవర్లో మరింత రెచ్చిపోయాడు. వరుసగా 6, 6, 6, 6, 6, 4 బాది 34 రన్స్ పిండుకున్నాడు. బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా విధ్వంసం సృష్టించిన పాండ్యా 68 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అతడికిది తొలి శతకం కావడం విశేషం.

## స్పోర్ట్స్

### ప్రపంచకప్ స్క్వాడ్‌లో కుర్రాళ్లకే అందలం..

**నమీబియా కెప్టెన్‌గా ఎరాస్మస్..!**




పొట్టి ప్రపంచకప్ వంటి ఐసీసీ టోర్నమెంట్ కోసం అనుభవజ్ఞులకు పెద్దపీట వేయడం చూశాం. కానీ, నమీబియా మాత్రం కుర్రాళ్లకే జై కొట్టింది. కేవలం 10 అంతర్జాతీయ మ్యాచ్‌ల అనుభవమే ఉన్న యువకులను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకుంది. గెర్హార్డ్ ఎరాస్మస్ కెప్టెన్‌గా శనివారం 15 మంది సభ్యులను మెగా టోర్నీకి సెలెక్టర్లు ఎంపిక చేశారు. వీరిలో సీనియర్లు 10 మందికాగా.. ఐదుగురు క్రికెటర్లు పట్టుమని పది మ్యాచ్‌లే ఆడడం విశేషం.ధనాధన్ ఆటతో వెలుగులోకి వచ్చిన నమీబియా యువ క్రికెటర్లు ఏకంగా వరల్డ్ కప్ బెర్తు పట్టేశారు. టీ20ల్లో విధ్వంసక ఆటగాడిగా పేరొందిన లౌరెన్ స్టీన్‌కాంప్ ఏడు మ్యాచుల్లో 126.85 స్ట్రయిక్ రేటు నమోదు చేశాడు. మిడిలార్డర్ బ్యాటర్లు జాన్ బాల్ట్, డైలాన్ లీచెర్, విలియం సైతం దమ్మున్న కుర్రాళ్లే. ఇక పేస్ దళంలో 20 ఏళ్ల జాక్ బ్రస్సెల్ కీలకం కానున్నాడు. ఈ యువకెరటం ఇప్పటివరకూ 23 వన్డేలు, 40 టీ20లు ఆడాడు.జాన్ ఫ్రైలింక్, రుబెన్‌లు సైతం అనుభవంగల బౌలర్లే. నిరుడు అక్టోబర్‌లో దక్షిణాఫ్రికాపై సంచలన విజయంలో భాగమైన మ్యాక్స్ హిన్గోకు సైతం ప్రపంచకప్ స్క్వాడ్‌లో చోటు లభించింది. గ్రూప్ ఏలో ఉన్న నమీబియా ఫిబ్రవరి 10న తమ తొలి పోరులో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. అనంతరం భారత్, నెదర్లాండ్స్, పాకిస్థాన్, యూఎస్‌ఏలతో లీగ్ దశ మ్యాచ్‌లు ఆడనుంది.

**నమీబియా టీ20 ప్రపంచకప్ స్క్వాడ్**

లౌరెన్ స్టీన్‌కాంప్, గెర్హార్డ్ ఎరాస్మస్(కెప్టెన్), విలియం మైబర్గ్, రూబెన్ ట్రంప్లెమన్, జన్ ఫ్రైలింక్, జనే గ్రీన్, బెర్నార్డ్ స్కోల్జ్, జన్ నికోల్ లోఫ్టీ ఈటన్, జేజే స్మిత్, బెన్ షికాంగో, జన్ బాల్ట్, మ్యాక్స్ హీన్గో, మలాన్ క్రుగెర్, డైలాన్ లీచెర్, జక్ బ్రస్సెల్.ఫిబ్రవరి 7వ తేదీన భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. ఈ మెగా టోర్నమెంట్‌కు ఆతిథ్యమిస్తున్న భారత్ అన్ని బోర్డుల కంటే ముందే స్క్వాడ్‌ను వెల్లడించింది. ఆ తర్వాత ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డులు తమ బృందాలను వెల్లడించాయి. త్వరలోనే మిగతా బోర్డులు స్క్వాడ్‌లను ప్రకటించనున్నాయి.